Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 171 | హైదరాబాద్ | శుక్రవారం 15 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# మోదీ సర్కారు వైఫల్యంతోనే నీట్ రద్దు




## లీకేజీల్లో భాజపా, భారాస మధ్య పోలికలు

### విద్యార్థుల భవిష్యత్తుకు విలువ లేకుండా చేశారు

### కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు

> పేపర్ లీకేజీ, అవినీతిలో భాగమైన వారు ఎంతటి వారైనా, ఏ స్థాయిలో ఉన్నా కఠిన శిక్షలు విధించాలి. నీట్-2026కు దేశవ్యాప్తంగా 551, విదేశాల్లో 14 నగరాల్లోని కేంద్రాల్లో దాదాపు 22.79 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షవిధానంలో లోపాలు, అక్రమాలతో విద్యార్థులంతా ఆందోళనలో ఉన్నారు. ప్రశ్నపత్రం లీకేజీపై కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పారదర్శకంగా, నిర్ణీత వ్యవధితో కూడిన, విశ్వసనీయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నా. - సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 14 (ప్రజాతీర్పు):**

నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ.. మోదీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రశ్నపత్రాల లీకేజీ కారణంగా పరీక్ష రద్దు కావడంతో యువత భవితవ్యంపై ప్రభావం పడుతోందని తెలిపారు. పోటీపరీక్షల ప్రశ్నపత్రాల లీకులతో విద్యార్థుల భవిష్యత్తుకు విలువ లేకుండా చేశారని అన్నారు. ప్రశ్న పత్రాల లీకేజీలు, వైఫల్యాలు, విద్యార్థులకు ద్రోహం, వ్యవస్థీకృత అవినీతిలో భాజపా, భారాస మధ్య పోలికలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటిదాకా కేంద్ర స్థాయిలో నిర్వహించే పలు పరీక్షల పత్రాలు లీకైనా సంబంధిత ఏ ఒక్క కేంద్ర మంత్రీ ఎందుకు రాజీనామా చేయలేదని.. వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.

**పెద్దనోట్ల రద్దు లాంటిదే..**

"నీట్ రద్దు.. దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన పెద్దనోట్ల రద్దు వంటిదే. లీకేజీలతో విద్యార్థులకు భవిష్యత్తు లేకుండా చేస్తున్నారు. దేశయువత భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. వ్యవస్థీకృతంగా మారిన ప్రశ్నపత్రాల లీకేజీలు, ప్రభుత్వ వైఫల్యాలు దేశ యువతను తీవ్ర అనిశ్చితి, నిరాశలోకి నెట్టాయి. ఎంతో ఒత్తిడి మధ్య ఏళ్ల తరబడి కష్టపడి చదువుకున్న విద్యార్థుల కలలు మోదీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం కల్లలు అయ్యాయి. ఎంతో మంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి, కొంతమంది నగలు అమ్మి పిల్లలను నీట్‌కు సిద్ధం చేశారు. ఇప్పుడు వారి ఆశలన్నీ గల్లంతు కావడం బాధాకరం. 2019 నుంచి 15 రాష్ట్రాల్లో ప్రధాన నియామక పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయి. భాజపా పాలిత రాష్ట్రాలే ఈ లీకేజీలకు ప్రధాన కేంద్రాలుగా మారాయి.

**గుజరాత్‌లోనే 14 లీకేజీ ఘటనలు..**

మోదీ అధికారంలోకి వచ్చాక 11 ఏళ్లలో ప్రభుత్వ పరీక్షల వ్యవస్థలో వ్యవస్థీకృత నేరాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన 'ది పేపర్ లీక్ డికేడ్' శ్వేతపత్రం ప్రకారం.. కేంద్ర, రాష్ట్ర పరీక్షల్లో ఇప్పటిదాకా 93 పేపర్ లీక్ ఘటనలు జరిగాయి. వీటితో దాదాపు 2 కోట్ల మంది విద్యార్థులు ప్రభావితమయ్యారు. 2024లో కేవలం ఎనిమిది వారాల్లోనే నాలుగు ప్రధాన జాతీయ పరీక్షలు.. నీట్ యూజీ, యూజీసీనెట్, సీఎస్ఐఆర్‌నెట్, నీట్ పీజీ రద్దు అయ్యాయి. 2024లో యూపీ పోలీసు కానిస్టేబుల్ పరీక్ష రద్దుకావడంతో 16 లక్షల మంది మహిళలతో సహా 48 లక్షల మంది అభ్యర్థులు

- మిగతా 2వ పేజీలో

# మోదీ మైండ్‌గేమ్!

## ఇరకాటంలో రేవంత్.. కాంగ్రెస్ వద్ద బలహీనపరిచే ఎత్తుగడనా?

### విపక్షాల విమర్శలకు ఊతం ఇచ్చిన పిలుపు

### నర్మగర్భ పిలుపు వెనుక మర్మమేమిటో?





**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

సీఎం రేవంత్‌రెడ్డి.. ఇరకాటంలో పడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆడిన మైండ్ గేమ్‌తో కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్ కొంత ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కొనేలా చేశారు. వాస్తవానికి ప్రధాని నరేంద్రమోదీ అనుసరిస్తున్న వ్యూహాలు అత్యంత ఆసక్తికరంగా, అదే సమయంలో ప్రత్యర్థి పార్టీలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలోని బలమైన, చురుకైన నాయకులను లక్ష్యంగా చేసుకుని మోదీ పన్నుతున్న మైండ్ గేమ్ ఇప్పుడు తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చుట్టూ తిరుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయాల్లో డైరెక్ట్ ఫైట్ కంటే సైకలాజికల్ వార్ చేయడంలో దిట్ట. కాంగ్రెస్ పార్టీలోని కీలక నాయకులను నేరుగా విమర్శించడం కంటే, వారిపై సొంత పార్టీలోనే అనుమానాలు కలిగేలా చేయడం మోదీ మార్కు రాజకీయం. గతంలో హిమంత బిస్వా శర్మ, జ్యోతిరాదిత్య సింధియా వంటి నేతల విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు ఆయన దృష్టి దక్షిణాదిలో కాంగ్రెస్‌కు పవర్ హౌస్‌గా మారిన రేవంత్ రెడ్డిపై పడింది. రేవంత్‌ను ప్రశంసించడం ద్వారా లేదా ఆయనకు సానుకూల సంకేతాలు పంపడం ద్వారా కాంగ్రెస్ హైకమాండ్ దృష్టిలో ఆయనను అనుమానితుడిగా నిలబెట్టాలనేది మోదీ వ్యూహంగా కనిపిస్తోంది.

**రాజకీయవర్గాల్లో చర్చ**

హెచ్ఐసీసీలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి రావాలని నర్మగర్భంగా పిలుపునివ్వడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. రేవంత్ రెడ్డి ఒకవైపు ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండాల్సి వస్తోంది. విభజన హామీలు, నిధుల కోసం ఆయన ప్రధానితో భేటీ అవుతుంటే, దానిని రాజకీయంగా ఉపయోగించుకోవడంలో బీజేపీ వ్యూహకర్తలు సఫలమవుతున్నారు. ఇది రేవంత్‌కు ఒక రకమైన ధర్మసంకటం లాంటిదే. కేంద్రంతో గొడవ పెట్టుకుంటే రాష్ట్రానికి నష్టం, కలిసుంటే సొంత పార్టీలో ముద్ర పడే ప్రమాదం ఉంది. మరోవైపు, తెలంగాణలో ప్రధాన

- మిగతా 2వ పేజీలో

# షబాష్.. పోలీస్



## హాట్సాఫ్ టు సీపీ గౌస్ ఆలంసాబ్

- పీఎంజే జ్యువెల్లరీ షాప్ దోపిడీ కేసు ఛేదన
- కరడు గట్టిన అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా అరెస్ట్
- పదిరోజుల్లోనే పట్టుకున్న కరీంనగర్ పోలీసులు
- ఇంకా రంగంలో ఐదు ప్రత్యేక పోలీసు బృందాలు
- మిగిలిన నిందితుల కోసం కొనసాగుతున్న వేట

**కరీంనగర్‌నే కాకుండా రాష్ట్రం మొత్తం ఉలిక్కిపడేలా చేసిన కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలరీ షాప్ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. పక్కా పథకంలో పట్టపగలు కాల్పులు జరిపి బంగారు ఆభరణాలను దోచుకున్న ముఠాను కరీంనగర్ పోలీసులు అంతే పక్కా పథకంతో పట్టుకున్నారు. దోపిడీ జరిగిన వెంటనే ఈ కేసు కరీంనగర్ సీపీ గౌస్ ఆలం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. దోపిడీ దొంగల ఆట కట్టిస్తే తన సర్వీస్‌లో ఓ మైలు రాయిలా నిలుస్తుందని భావించారు.**

**(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)**

కరీంనగర్ సీపీ గౌస్ ఆలం నేతృత్వంలో కరీంనగర్ ఏసీపీ వెంకటస్వామి, వన్ టౌన్ సీఐ రాంచందరావు, టు టైన్ సీఐ సృజన్‌రెడ్డి, త్రిటౌన్ సీఐ తిర్మల్ గౌడ్‌ల బృందం ఈ కరడు గట్టిన అంతర్రాష్ట్ర దోపిడీ దొంగల ముఠాను ఘటన జరిగిన కేవలం పది రోజుల్లోనే వెంటాడి పట్టుకున్నారు. సినీ పక్కీలో దొంగలు దోపిడీ చేయగా, కరీంనగర్ పోలీసులు తనదైన సాంకేతికతో దొంగల ఆచూకీ కనుక్కుని అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో బీహార్, పశ్చిమ బెంగాల్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న అంతర్రాష్ట్ర దోపిడీ ముఠాకు చెందిన ముగ్గురు నిందితులను కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 3వ తేదీన కరీంనగర్ 2-టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని

- మిగతా 2వ పేజీలో

# న్యాయ సమీక్ష రాజ్యాంగ విధి

## శబరిమల కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్య

### తీర్పు రిజర్వు



న్యూఢిల్లీ: న్యాయ సమీక్షాధికారం తమ రాజ్యాంగ విధి అని, సంస్కరణలు, సంక్షేమం వంటి అంశాల్లో ఆ అధికారాన్ని తాము వదులుకోజాలమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కేరళలోని శబరిమల, తదితర మత ప్రాంతాల్లో మహిళలపై వివక్ష కొనసాగుతోందంటూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోని రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టడం తెల్సిందే. ఈ కేసులో అమికస్ క్యూరీగా ఉన్న సీనియర్ లాయర్ కె.పరమేశ్వర్ గురువారం తన వాదనలు వినిపించారు. 'సామాజిక సంక్షేమం, సంస్కరణల ప్రాథమిక బాధ్యత శాసనసభలపైనే ఉంటుంది. ఇది రాజ్యాంగబద్ధమైన ఆదేశం. దీనర్థం కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో కోర్టులకు అధికారం లేదని కాదు. న్యాయస్థానం అత్యుత్సాహం చూపే సంస్కర్త మాదిరిగా ఉండరాదు, అలాగని ప్రేక్షక పాత్రకే పరిమితం కారాదు'అని పరమేశ్వర్ పేర్కొన్నారు. 'మతపరమైన హక్కుల చెల్లుబాటును హేతుబద్ధత వంటి అంశాల ఆధారంగా అంచనా వేయకూడదు. విశ్వాసానికి, హేతబద్ధతకు చాలా వ్యత్యాసం ఉంది. హేతుబద్ధతను తెరపైకి తెచ్చిన

- మిగతా 2వ పేజీలో



# ఫార్ములా-ఈ రేస్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు

### అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డికి కూడా..

### జూలై 31న హాజరుకావాలన్న ఏసీబీ కోర్టు

సిటీ కోర్టులు, (హైదరాబాద్): ఫార్ములా-ఈ రేస్ కేసులో మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నాంపల్లిలోని ఏసీబీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఏసీబీ అధికారులు దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న కోర్టు కేటీఆర్ (ఏ-1)తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్‌కుమార్ (ఏ-2), హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డి (ఏ-3)కి గురువారం నోటీసులు జారీ చేసింది. జూలై 31న కోర్టులో హాజరుకావాలని తెలిపింది. స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు (ఏ-4), యూకేకు చెందిన ఎఫ్ఈఓ సంస్థ (ఏ-5)లను కూడా ఏసీబీ ఈ కేసులో నిందితులుగాం

- మిగతా 2వ పేజీలో



# కేరళం సీఎం సతీశన్

## పది రోజుల ఉత్కంఠకు తెర

### ప్రజాభిప్రాయానికి జైకొట్టిన కాంగ్రెస్ అధిష్ఠానం

### ఇది సమష్టి విజయం: వీడీ సతీశన్

### అధిష్ఠాన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా

### ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్

న్యూఢిల్లీ, మే 14: ప్రజాభిప్రాయానికే కాంగ్రెస్ అధిష్ఠానం తలొగ్గుతూ.. కేరళం ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్‌ను ఎంపిక చేసింది. ఈ మేరకు గురువారం న్యూఢిల్లీలో కేరళం

- మిగతా 2వ పేజీలో




# హోర్ముజ్‌లో భారత నౌకపై డ్రోన్‌దాడి

### ప్రాణాలను రక్షించుకున్న 14 మంది సిబ్బంది

న్యూ ఢిల్లీ, మే 14: హోర్ముజ్ జలసంధిలో భారత్ నౌకపై డ్రోన్‌దాడి జరిగింది. సోమాలియాలోని బెర్బెరా నుంచి షార్జాకు వస్తున్న ఈ నౌక ఒమన్‌లోని లీమా సమీపంలో ఓ డ్రోన్‌దాడి చేయడంతో భారీపేలు డు సంభవించి మంటల్లో చిక్కుకుంది. అనుమానిత డ్రోన్ దాడి వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నారు. అయితే అప్పటికే నౌకలోని 14మంది భారత సిబ్బంది లైఫ్‌బోట్ల సాయంతో సురక్షితంగా బయటపడ్డారు. వీరిని రక్షించామని, దిబా పోర్టుకు తరలించామని ఒమన్ నావికాదళం రక్షించినట్లు ప్రకటించింది. అయితే దాడి ఎవరు చేశారనేది

- మిగతా 2వ పేజీలో

# మోదీ మైండ్‌గేమ్!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ పరిస్థితిని తమకు అనుకూలంగా మలుచుకుంటోంది. రేవంత్ రెడ్డి ఏనాటికైనా బీజేపీలోకి వెళ్తారని, ఆయన ఆర్ఎస్ఎస్ భావజాలం ఉన్న వ్యక్తి అని కేటీఆర్ వంటి నేతలు పదేపదే ప్రచారం చేస్తున్నారు. బీజేపీ నేతలతో రేవంత్ టచ్‌లో ఉన్నారనే పుకార్లను లేవనెత్తడం ద్వారా కాంగ్రెస్ కేడర్‌లో, ప్రజల్లో గందరగోళం సృష్టించాలన్నది వారి ప్లాన్. మోదీ వేస్తున్న పాచికలకు బీఆర్ఎస్ ప్రచారం తోడవ్వడం రేవంత్‌కు రాజకీయంగా ఇబ్బందికర పరిణామమే. అయితే రేవంత్ రెడ్డి శైలి ఇందుకు భిన్నంగా ఉంటుంది. రాజకీయ అవసరం ఏర్పడినప్పుడు మోదీని డెమోన్ అని విమర్శించడానికి కూడా ఆయన వెనుకాడరు. తెలంగాణా గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో ఆయన చూపిన దూకుడు వెనుక మోదీ-షా ద్వయాన్ని ఢీకొనే ధైర్యం ఉంది. కానీ, మోదీ విసిరే ప్రశంసల అస్త్రాలు విమర్శల కంటే ప్రమాదకరమైనవి. శత్రువును విమర్శించడం కంటే, శత్రువును పొగడటం ద్వారా అతడిని సొంత గూటిలోనే ఒంటరిని చేసే మోదీ ఎత్తుగడలను రేవంత్ ఎలా తిప్పికొడతారన్నది ఆసక్తికరం.

# ఫార్ములా-ఈ రేస్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

చేర్చింది. హెచ్ఎండీఏకు చెందిన రూ.55 కోట్లకు పైగా నిధులను విదేశీ సంస్థలకు నిందితులు మళ్లించినట్లు ఏసీబీ అభియోగాలు మోపింది. ఆర్థిక లావాదేవీలు, తదితరాలకు సంబంధించి దాదాపు వెయ్యికి పైగా పత్రాలను కోర్టుకు సమర్పించింది. ఈ మేరకు చార్జిషిట్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం పత్రాల పరిశీలన అనంతరం విచారణకు స్వీకరించనుంది.

### రూ. 54.89 కోట్ల మళ్లింపు ఆరోపణలు

కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గత గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, అర్వింద్‌కుమార్ ప్రాసిక్యూషన్‌కు కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 ఫిబ్రవరిలో హుస్సేన్‌సాగర్ వద్ద ఫార్ములా-ఈ కార్ రేస్ పోటీలు నిర్వహించారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా నిబంధనలు ఉల్లంఘించి హెచ్ఎండీఏకు చెందిన రూ.54.89 కోట్లను విదేశీ కంపెనీ ఖాతాల్లోకి మళ్లించారన్నది ఈ కేసులో ప్రధాన ఆరోపణ. కాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఈ నిధుల విషయంలో ఎంఏయూడీ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ 2024 డిసెంబర్ 18న ఏసీబీకి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా డిసెంబర్ 19న ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇప్పటికే కేటీఆర్ తదితరులు విచారించింది.

# హోర్ముజ్‌లో భారత నౌకపై డ్రోన్‌దాడి

(మొదటి పేజీ తరువాయి)

తెలియరాలేదు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని ఒమన్ పోలీసులు ప్రకటించారు. వాణిజ్యనౌకలు, పౌర నావికులను లక్ష్యంగా చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. భారత నావికులను కాపాడిన ఒమన్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది. పశ్చిమాసియా నుంచి ఓ ఎల్పీజీ నౌక హో ర్ముజ్ జలసంధిని దాటి భారత్‌కు వస్తుంది.

# సతీశన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు

## కేరళ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని వెల్లడి

హైదరాబాద్: కేరళ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపికైన వీడీ సతీశన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. "దశాబ్దాలుగా కేరళ ప్రజలకు సేవ చేస్తూ... విలువలతో కూడిన రాజకీయాలు చేసే సతీశన్‌కు ఈ పదవి రావడం సముచిత గుర్తింపు. పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, పర్యాటకం వంటి రంగాల్లో కేరళ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆ రాష్ట్రం మరింత ప్రగతి, సుసంపన్నత దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

# సీఎం రేవంత్ కాన్వాయ్ వాహనాల కుదింపు!

## సీఎం వాహనశ్రేణి మూడుకు, మంత్రుల వాహనాలు రెండుకు తగ్గించే అవకాశం



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాన్వాయ్ వాహనాల సంఖ్యను తగ్గిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సీఎంతో పాటు ఇతర మంత్రుల వాహనాల సంఖ్యలోనూ తగ్గింపు చేసినట్లు తెలిసింది. సీఎం కాన్వాయ్‌లో ప్రస్తుతం 9 వాహనాలు ఉండగా ఆ సంఖ్యను మూడుకు తగ్గించినట్లుగా తెలిసింది. ఇప్పటికే ఇందుకు సంబంధించి భద్రతాధికారులు ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. ఈ ట్రయల్ రన్‌లో భాగంగా గురువారం తన క్యాంపు ఆఫీసు నుంచి ఎంసీఆర్‌హెచ్ఆర్డీకి మూడు వాహనాల కాన్వాయ్ లోనే వెళ్లారు. అయితే, దీనిపై తుది నిర్ణయం ఇంకా జరగలేదని, నేడో, రేపో పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుందని సీఎంవో వర్గాల ద్వారా తెలిసింది. అదేవిధంగా కేబినెట్ మంత్రుల కాన్వాయ్ లోనూ పైలట్ వాహనాలను తొలగించనున్నట్లుగా సమాచారం. దీంతో మంత్రుల వాహనాల సంఖ్య రెండుకు తగ్గనుంది. ఇరాన్-అమెరికా యుద్ధం నేపథ్యంలో దేశంలోనూ పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించేందుకు కేంద్రం పలు చర్యలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే సీఎం రేవంత్ కూడా తన కాన్వాయ్ వాహనాలను కుదించుకోవాలనే నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. ఈ మేరకు భద్రతా వ్యవహారాలను చూసే పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.




# షబాష్.. పోలీస్

(మొదటి పేజీ తరువాయి)

పీఎంజే జ్యువెలరీ షాపులో ఐదుగురు దుండగులు తుపాకులతో చొరబడి సిబ్బందిపై కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. అడ్డువచ్చిన నలుగురు ఉద్యోగులు గాయపడగా, దుండగులు సుమారు రూ.82.02 లక్షల విలువైన 161.4 తులాల బంగారు ఆభరణాలు, 112 క్యారెట్ల వజ్రాభరణాలను దోచుకెళ్లారు. ఈ దోపిడీకి బీహార్ జైలులో ఉన్న అంతర్రాష్ట్ర గ్యాంగ్ హ్యాండ్లర్ "ది గోల్డెన్ థీఫ్"గా పేరొందిన సుభోద్ సింగ్ సూత్రధారిగా వ్యవహరించినట్లు దర్యాప్తులో తేలిందని సీపీ తెలిపారు. అతని సూచనల మేరకు రఘునాథ్ కర్మాకర్ నేతృత్వంలోని ముఠా రెండు నెలల ముందుగానే తెలంగాణకు చేరుకుని ఖమ్మం, సిద్ధిపేట, పెద్దపల్లి, కరీంనగర్ ప్రాంతాల్లోని బ్యాంకులు, జ్యువెలరీ షాపులపై రేక్కీ నిర్వహించినట్లు వెల్లడించారు. సాంకేతిక నిఘా, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టి బుధవారం వెలిచాల ఎక్స్‌రోడ్ వద్ద ప్రధాన నిందితుడు రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగీరా సింగ్‌ను అదుపులోకి తీసుకున్నాయి. మిగిలిన ఇద్దరు నిందితులు రవీష్ కుమార్, మెహతాబ్ ఖాన్లను బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అరెస్ట్ చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై కరీంనగర్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి రూ.51 వేల నగదు, రెండు మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, నకిలీ ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దోపిడీ కోసం నిందితులు మహారాష్ట్రలోని గడ్‌చందూర్ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఆరు పిస్టల్స్, మ్యాగజైన్లను సేకరించినట్లు విచారణలో వెల్లడైంది. నకిలీ ఆధార్ కార్డులతో లాడ్జీల్లో బస చేయడంతో పాటు, ఒక్కో సిమ్ కార్డును రూ.10 వేల చొప్పున కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. దోపిడీ అనంతరం బైక్ నంబర్ ప్లేట్లు మార్చి, కొందరు గోదావరి నది దాటి, మరికొందరు అడవి మార్గంలో కార్ల ద్వారా పరారైనట్లు తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 13 మంది నిందితులను గుర్తించినట్లు సీపీ వెల్లడించారు. పరారీలో ఉన్న గ్యాంగ్ లీడర్ సుభోద్ సింగ్‌తో పాటు మరో 10 మంది కోసం ఐదు ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. నిందితులపై వివిధ రాష్ట్రాల్లో హత్యలు, దోపిడీలు, ఆయుధ చట్టం కింద అనేక కేసులు నమోదై ఉన్నట్లు వివరించారు.

### సీసీ టీవీలు ఏర్పాటు చేసుకోవాలి: సీపీ

కరీంనగర్ జిల్లాలోని వ్యాపార సంస్థలు, బ్యాంకులు, లాడ్జీల యజమానులు నాణ్యమైన సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీపీ గౌస్ ఆలం సూచించారు. ఆయా సంస్థల వద్ద ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకుని, అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, లాడ్జీలు, గెస్ట్‌హౌస్‌లు సరైన ధ్రువీకరణలు ఉంటేనే గదులు అద్దెకు ఇవ్వాలని సీపీ సూచించారు. బంగారం, నగదు రవాణా సమయంలో భద్రతా నియమాలు పాటించాలని, ఎమర్జెన్సీ అలారం వ్యవస్థలు, పానిక్ బటన్లు ఏర్పాటు చేసుకోవాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సీపీ గౌస్ ఆలం సూచించారు. ఈ కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.

# మోదీ సర్కారు వైఫల్యంతోనే నీట్ రద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు పడ్డారు. పీఎం సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో 14 ప్రధాన పరీక్షల ప్రశ్నపత్రాల బహిర్గతమయ్యాయి. యూపీ, మధ్యప్రదేశ్, హరియాణా భాజపా పాలిత రాష్ట్రాలు కుంభకోణాల జాబితాలో ఉన్నాయి. 2024 ఫిబ్రవరిలో పబ్లిక్ పరీక్షల (తప్పుడు మార్గాల నివారణ) చట్టం ఆమోదించినా, ఇప్పటికే పలు కుంభకోణాలు వెలుగు చూసినా.. ఆ చట్టం అమల్లోకి రాలేదు.

### విశ్వసనీయత కాపాడాలి...

జాతీయస్థాయిలో నిర్వహించే పరీక్షల విశ్వసనీయత కాపాడాలి. పేపర్ లీకేజీ, అవినీతిలో భాగమైన వారు ఎంతటి వారైనా, ఏ స్థాయిలో ఉన్నా కఠిన శిక్షలు విధించాలి. నీట్-2026కు దేశవ్యాప్తంగా 551, విదేశాల్లో 14 నగరాల్లోని కేంద్రాల్లో దాదాపు 22.79 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ప్రశ్నపత్రం లీకేజీ, పరీక్షవిధానంలో లోపాలు, అక్రమాలతో విద్యార్థులంతా ఆందోళనలో ఉన్నారు. ప్రశ్నపత్రం లీకేజీపై కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పారదర్శకంగా, నిర్ణీత వ్యవధితో కూడిన, విశ్వసనీయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నా. వ్యవస్థాపరమైన వైఫల్యాల కారణంగా అమాయక విద్యార్థులు పదేపదే ఇబ్బందులు పడకూడదని కోరుతున్నాం. ఎంతో మానసిక ఒత్తిడి, ఆర్థిక భారంతో విద్యార్థులు నీట్‌కు సన్నద్ధమవుతుంటారు. పోటీపరీక్షలు విద్యార్థుల ప్రతిభ, అవకాశాలకు వేదికగా ఉండాలి.. కానీ ఆందోళనకు, అనిశ్చితికి కారణం కాకూడదు.

తాజా సంక్షోభం కారణంగా ప్రభావితమైన విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది. సాధ్యమైనంత మద్దతు ఇస్తుంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరీక్షల నిర్వహణలో బలమైన రక్షణాత్మక చర్యలు, సాంకేతికంగా భద్రత, వ్యవస్థల్లో జవాబుదారీతనం ఉండాలి. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందకూడదు" అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# కేరళం సీఎం వీడీ సతీశన్

(మొదటి పేజీ తరువాయి)

సీఎంగా సతీశన్ పేరును ఏఐసీసీ ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు అధిష్ఠానం ఆశీస్సులు ఉన్నా.. కేరళంలోని పార్టీ కేడర్‌లో అత్యధికులు ఆయన వైపు మొగ్గుచూపినా.. ప్రజాభిప్రాయం మా త్రం సతీశన్ వైపు ఉండడంతో వీడీ సతీశన్ పేరును పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. దీంతో కేరళంలో 10 రోజులు ఉత్కంఠకు తెరపడి, చివరకు సీఎం పదవి వడస్సేరి దామోదరన్ సతీశన్‌ను వరించింది. తన పేరును సీఎంగా ఖరారు చేసిన అనంతరం వీడీ సతీశన్ మీడియా తో మాట్లాడుతూ.. కేరళంలో కాంగ్రెస్ కూటమి ఘన విజ యం వెనుక వేణుగోపాల్, చెన్నితాల ఎనలేని కృషి ఉందని, ఈ ప్రజాతీర్పు.. వ్యక్తిగతం కాదని, ఇది సమష్టి విజయమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాన్ని మన స్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, వీడీ సతీశన్‌కు నా అభినందనలు అని ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఢిల్లీలో అన్నారు. ఇటీవల నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కేరళం ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. 140 అసెంబ్లీ స్థానాలు ఉన్న కాంగ్రెస్ సారథ్యంలోని యూనైటెడ్ డెమోక్రటిక్ ఫ్రెంట్ (యూడీఎఫ్)కు 102 స్థానాలు కట్టబెట్టారు. దీంతో పదేళ్ల ఎల్డీఎఫ్ పాలనకు తెరపడింది. అయి తే సీఎం అభ్యర్థి ఎంపికపై తీవ్ర పోటీ నెలకొంది. దాంతో పార్టీ అధిష్ఠానం కేరళంలోని కాంగ్రెస్ నేతలతో వరుసగా సంప్రదింపులు జరిపి చివరకు వీడీ సతీశన్ పేరును ఖరారు చేసింది. ఎల్డీఎఫ్ ప్రభుత్వ హయాంలో వీడీ సతీశన్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు. క్లిష్ట సమయలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం ఆయన తీవ్రంగా శ్రమించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీని ప్రతిపక్షం నుంచి అధికార పక్షంలోకి తీసుకు రావడంలో సతీశన్ కీలక పాత్ర పోషించారు. కేరళంలోని కాంగ్రెస్ పార్టీ కేడర్‌లో కూడా ఇదే అభిప్రాయం బలంగా ఉంది. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకున్న అధిష్ఠానం సతీశన్ వైపు మొగ్గ చూపింది.

### ఈ విజయంలో వేణుగోపాల్, చెన్నితాల కీలకపాత్ర కాబోయే కేరళం సీఎం వీడీ సతీశన్

కేరళం ముఖ్యమంత్రిగా నియమితులైన తర్వాత వీడీ సతీసన్ వేణుగోపాల్, చెన్నితాలను ప్రశంసించారు. కేరళంలో కాంగ్రెస్ నే తృత్వంలోని కూటమి ఘన విజయం వెనుక తన సహ అభ్యర్థులైన కేసీ వేణుగోపాల్, రమేష్ చెన్నితాల ఉన్నారని స్పష్టం చేశారు. ఈ ప్రజాతీర్పు వ్యక్తిగత విజయం కాదని, సమిష్టి విజయమని ఆయన వెల్లడించారు. సీఎం పదవి కోసం పార్టీలో రోజుల తరబడి తీవ్రమైన లాబీయింగ్, వర్గపోరాటాలు జరుగుతున్న నేపథ్యంలో, కేరళలో ఏఐసీసీ కార్యకలాపాలను రోజువారీగా సమన్వయం చేస్తున్నందుకు వేణుగోపాల్‌ను సతీసన్ ప్రశంసించారు. అలాగే, ప్రచార కమిటీ చైర్‌పర్సన్‌గా చెన్నితాల పాత్రను అంగీకరిస్తూ, పార్టీ ఘనంగా తిరిగి అధికారంలోకి రావడంలో ఈ ఇద్దరు నాయకులు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 'నేను దీనిని వ్యక్తిగత విజయంగా భావించడం లేదు. ఈ విజ యానికి చాలా మంది దోహదపడ్డారు. ఏఐసీసీ అతిపెద్ద పాత్ర పోషించింది. కేసీ వేణు గోపాల్ అన్ని ప్రయత్నాలను సమన్వయం చేశారు. ఆయన ప్రతిరోజూ మాతో నిరంతరం సంప్రదిస్తూ, దిశానిర్దేశాలు, మార్గని ర్దేశం అందించారు' అని కాబోయే ముఖ్యమంత్రి సతీశన్ అన్నారు. రమేష్ చెన్నితాల కూడా ఈ విజయంలో కీలక పాత్ర పోషించారని, ఆయన నా నాయకుడని, ప్రియమై న సహచరుడని తెలిపారు. ఇకపై నేను అందరినీ కలుపుకొని వారి నమ్మకం, మద్దతుతో ముందుకు సాగుతానని చెప్పారు. అందరినీ సమన్వయం చేసుకుని కేరళం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

### అధిష్ఠానం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా ఏఐసీసీ కేసీ వేణుగోపాల్

కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకున్న నిర్ణ యాన్ని ఏఐసీసీ ప్ర ధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ 'హృదయపూర్వకంగా స్వాగతించారు. తదుపరి ముఖ్యమంత్రిగా సతీశన్‌కు తన మద్ద తును ప్రకటించారు. కేరళం సీఎంగా సతీశన్ పేరును అధిష్ఠానం ప్రకించిన తర్వాత ఢిల్లీ లో మీడియాతో వేణుగోపాల్ మాట్లాడారు. 'తుది నిర్ణయం వెలువడింది. కేరళ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అభ్యర్థిగా వీడీ సతీశన్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ నిర్ణయాన్ని నేను మనస్ఫూర్తిగా స్వాగతిస్తు న్నాను. ఈ పదవి లభించినందుకు వీడీ సతీశన్‌కు నా అభినందనలు' అని తెలిపారు. పార్టీలో అంతర్గత విభేదాలు ఉన్నాయన్న ఊహాగానాలను కూడా ఆయన కొట్టిపారేశారు. ఇకపై ఎటువంటి సమస్యలూ తలె త్తవని, తనకు పార్టీ, పార్టీ కార్యకర్తలే అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. కేరళం సీఎం పదవికి తనను పరిగణించనప్పటికీ, పార్టీయే సర్వోన్నతమని ఆయన అన్నారు. తనకు పార్టీ, దాని కార్యకర్తలే సర్వోన్నతులని, పార్టీ కార్యకర్తలు బాధపడితే.. తాను కూడా బాధపడతానని ఆయన తెలిపారు. సీఎం పదవికి ప్రధాన పోటీదారులలో ఒకరిగా ఉన్నప్పటికీ, ఈ నిర్ణయాన్ని తాను పూర్తిగా అంగీకరిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్క అంశాన్ని పరిగణనలోకి తీసుకున్న తర్వాతే పార్టీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుందని, దానిలో ఎలాంటి సందేహమూ లేదని వేణుగోపాల్ చెప్పారు.

### ఆరుసార్లు ఎమ్మెల్యేగా..

వీడీ సతీశన్ పూర్తి పేరు వడస్సేరి దామోదరన్ సతీశన్. కొచ్చికి సమీపంలోని ఎర్నాకులం జిల్లాలోని నెట్టూర్‌లో 1964, మే 31వ తేదీన ఆయన జన్మించారు. వృ త్తిరీత్యా కేరళం హైకోర్టులో న్యా యవాది. సతీసన్ రాజకీయ ప్రస్థానం క్యాంపస్‌లో ప్రారంభమైంది. అక్కడ ఆయన 1986-87లో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ యూనియన్ ఛైర్మన్ గా పనిచేశారు. ఆ తర్వాత కేరళం కాంగ్రెస్ విద్యార్థి విభాగమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (కేఎన్ఎస్‌యూఐ)కి కార్యదర్శి అయ్యారు.దీంతో చిన్న వయ సులోనే ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. కాంగ్రెస్ పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. ఒక సమర్థుడైన నిర్వాహకుడిగా తనను తాను నిరూపించుకున్నారు. ఆయన కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) ఉపాధ్యక్షుడిగా, ఆ తర్వా త కేరళం అసెంబ్లీలో పార్టీ చీఫ్ విప్‌గా పనిచేశారు. సామాజిక కార్యకర్తగానూ పేరు సంపాదించుకున్నారు. మంచి వక్తగానూ పేరొందారు. తర్వాత ప్రజానేతగా, ఎలాంటి గ్రూపు రాజకీయాలకు చోటివ్వకుండా సంస్కరణాభిలాషిగా, శ్రేయోభిలా షిగా ఎదిగారు. పరాపూర్ నుంచి వరుసగా ఆరుసార్లు (2001, 2006, 2011, 2016, 2021, 2026) ఎమ్మెల్యేగా సతీశన్ ఎన్నికయ్యారు. 2021లో ఆయన రాజకీయ జీవితం మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ విజ యం సాధించగా, యూడీఎఫ్ ప్రతిపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితుల య్యారు. ఎల్‌డీఎఫ్‌ను ఎదుర్కొనే నేతగా ఎదిగారు. అవి నీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి, పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. దేశంలో హస్తం చతికిల పడుతున్నా రాష్ట్రంలో మా త్రం కాంగ్రెస్‌ను కొత్తపుంతలు తొక్కించారు. ఎన్నికల్లో విజయన్‌కు ప్రధాన పోటీదారుగా తనను తాను నిరూపించుకున్నారు. అందుకే సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఇదే విషయం వెల్లడైంది. పార్టీ ఎమ్మెల్యేల్లో అత్యధికులు ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్ వైపు మొగ్గు చూపగా, ప్రజల్లో మాత్రం సతీశన్ పేరు మారుమోగింది. దీంతో ప్రజాభిప్రాయానికి అధిష్ఠానం జైకొడుతూ.. చివరికు సతీశన్‌ను సీఎం పదవికి ఎంపిక చేసింది.

# న్యాయ సమీక్ష రాజ్యాంగ విధి

(మొదటి పేజీ తరువాయి)

పక్షంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26లు ఉనికినే కోల్పోతాయి. ప్రజల స్వేచ్ఛను, సమగ్రతను కాపాడే సందర్భాల్లో మాత్రమే న్యాయస్థానాలు మతాచారాల్లో జోక్యం చేసుకోవచ్చు'అంటూ ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై సీజేఐ ఏకీభవించారు. 'న్యాయసమీక్ష బాధ్యతను రాజ్యాంగ న్యాయస్థానం వదులుకోజాలదు. ఇది కేవలం అధికారానికి సంబంధించిన అంశం కాదు. రాజ్యాంగం కోర్టుకున్న రాజ్యాంగవిధి'అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు.

### 16 రోజులపాటు కొనసాగిన వాదనలు

ప్రార్థనాస్థలాల్లో మహిళలపై వివక్షపై వాదనలు వాదనలు ముగించిన 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆయా పక్షాలు తమ వాదనలను ఈ నెల 29వ తేదీలోగా పూర్తిస్థాయిలో రాతపూర్వకంగా అందజేయాలని ఆదేశించింది. జస్టిస్ సూర్యకాంత్ సారథ్యంలోనిరాజ్యాంగ ధర్మాసనం 16 రోజులపాటు వాదనలు విన్నది. సీఎస్ వైద్యనాథన్, అభిషేక్ సింఘ్వి, ముకుల్ రోహత్గి, ఇందిరా జైసింగ్, నీరజ్ కిషన్ కౌల్, గోపాల్ శంకరనారాయణన్ తదితర సీనియర్ లాయర్లు వాదనలు వినిపించారు. ధర్మాసనంలో సీజేతోపాటు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఆగస్టీన్ జార్జి మసీహ్, జస్టిస్ ప్రసన్న బీ వరాలె, జస్టిస్ ఆర్.మహదేవన్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి ఉన్నారు. అంతకు ముందు కేంద్రం, శబరిమల ఆలయంలోకి 10--50 ఏళ్ల మధ్యవయస్కులైన మహిళలను అనుమతించరాన్న నిబంధనను కొనసాగించాలని సుప్రీంకోర్టుకు రాతపూర్వకంగా తెలిపింది. ఈ నిబంధనల మత విశ్వాసాల పరిధిలోకి వస్తుందని, న్యాయపరమైన సమీక్షకు ఇది అతీతమని వివరించింది. శబరిమలలోని అయ్యప్ప ఆలయంలోకి 10--50 ఏళ్ల మధ్య వయస్సున్న మహిళల



ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని ఎత్తి వేస్తూ సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనం 2018లో తీర్పు వెలువరించడం తెల్సిందే. అనంతరం సుప్రీంకోర్టు ఈ అంశంపై అంతిమ నిర్ణయాన్ని తీసుకునే అవకాశాన్ని విస్తృత ధర్మాసనానికి బదలాయించాలని నిర్ణయించింది. శబరిమలతోపాటు మసీదులు, దర్గాల్లో ముస్లిం మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధం, పార్సీయేతర పురుషులను వివాహమాడిన పార్సీ మహిళలను ఆ మత పవిత్రప్రాంతంలోకి అనుమతించారన్న అంశంపైనా తాజాగా విస్తృత ధర్మాసనం విచారణ జరిపింది. ముస్లిం, పార్సీ మహిళలు తమ ప్రార్థనా స్థలాల్లోకి ప్రవేశించకుండా విధించిన ఆంక్షల వంటి మత స్వేచ్ఛా వ్యవహారాల్లో సంపూర్ణ న్యాయం చేయడానికి ఒక న్యాయ విధానాన్ని రూపొందించాల్సి ఉంటుందని కూడా ధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ హక్కు పరిధిలోకి వచ్చే ఏడు ప్రశ్నలను పరిశీలిస్తామని ధర్మాసనం ముందుగానే తెలిపింది. అవి.. ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛా హక్కు పరిధి, పరిమితి ఏమిటి? ఆర్టికల్ 25 ప్రకారం దఖలు పడే హక్కులకు, ఆర్టికల్ 26 కింద మతపరమైన సంస్థలకు ఉండే హక్కులకు మధ్య ఉన్న సంబంధం ఏమిటి? ఆర్టికల్ 26 ప్రకారం మత సంస్థలకు ఉండే హక్కులు.. ప్రజా శాంతి, నైతికత, ఆరోగ్యంతో పాటు ఇతర ప్రాథమిక హక్కులకు కూడా లోబడి ఉంటాయా? ఆర్టికల్ 25, 26లలో పేర్కొన్న నైతికత అనే పదానికి అర్థం, పరిధి ఏమిటి? అందులో రాజ్యాంగబద్ధమైన నైతికత కూడా భాగమేనా? ఆర్టికల్ 25లో పేర్కొన్న మతపరమైన ఆచారాల విషయంలో న్యాయ సమీక్షకు ఎంత వరకు అవకాశముంటుంది? రాజ్యాంగంలోని అధికరణ 25 (2) (బీ)లో ఉన్న హిందువులలోని విభాగాలు అనే పదానికి అర్థం ఏమిటి? ఏదైనా ఒక మత సమూహానికి, సంస్థకు చెందని వ్యక్తి, ఆ మతానికి సంబంధించిన ఆచారాలను ప్రశ్నిస్తూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేయొచ్చా?.



## టీడీపీ.మహానాడు రవాణా కమిటీ లో సంజయ్ కుమార్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 14**



తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నెల్లూరులో ఈనెల 27 నుంచి నిర్వహిస్తున్న మహానాడు 2026 నిర్వహణలో భాగంగా రవాణా కమిటీ లో తెలంగాణకు చెందిన పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బి సంజయ్ కుమార్ నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ ప్రభుత్వాలు కొనసాగించిన పార్టీలు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తన నిజాయితీ నిబద్ధతగా ఉన్న నాకు ఈ అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు,కి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రివర్యులు నారా లోకేష్ కి మరియు తెలంగాణ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మీ సంజయ్ కుమార్, పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్.




## వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు అల్పాహారం

**(గుండేటి రాజు, ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 14**

వచ్చే విద్యా సంవత్సరం 2026-27 నుంచి తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం కూడా అందించనున్నట్లు జిల్లా విద్యాధికారి కె. రాము తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్‌లో గురువారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్యతో పాటు సమగ్ర అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎస్ఎస్సీ పరీక్షల్లో ప్రతిభ కనబర్చారని, 3 వేల మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. అలాగే ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 9 వస్తువులతో కూడిన కిట్‌ను విద్యార్థులకు అందజేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో కొత్తగా 78 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు, 3 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ప్రైవేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఫీజులు చెల్లించి ఆర్థిక భారం మోసే బదులు, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రకళ, పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై తప్పుడు ప్రచారం

### జమ్మికుంటలో పోస్టర్లు చించివేసిన బీజేపీ నాయకులు.

**జమ్మికుంట, మే 14 ప్రజాతీర్పు**

రాజకీయంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని ఎదుర్కోలేక, ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నాయని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఆయన కుమారుడు భగీరథపై తప్పుడు ప్రచారం చేస్తూ జమ్మికుంట పట్టణంలో అంటించిన పోస్టర్లను బీజేపీ శ్రేణులు గురువారం చించివేసి తమ నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. నిన్న న్యాయస్థానంలో బండి భగీరథ స్వయంగా హాజరైనప్పటికీ, ఆయన హాజరుకాలేదంటూ తప్పుడు సమాచారంతో పోస్టర్లు వేయడం దుర్మార్గమని మండిపడ్డారు. మంత్రి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి చర్యలను ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించారు.పట్టణ శాఖ ఆధ్వర్యంలో నాయకులంతా కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ, అంటించిన వివాదాస్పద పోస్టర్లన్నింటినీ తొలగించారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమని, కానీ కుటుంబ సభ్యులను లాగుతూ తప్పుడు పోస్టర్లు వేయడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని నాయకులు ధ్వజమెత్తారు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ నాయకులు దొంతరవేణ రమేష్ యాదవ్, సంపెల్లి సంపత్ రావు, కైలాసకోటి గణేష్,ఆవుల తిరుపతి,శ్రీపతి అఖిల్,అడవుల శ్రీధర్, రాయబారం సురేష్,పంజాల అనిల్,ఉడుగుల మహేందర్, సుంకర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇతర రాష్ట్రాల కార్మికుల వివరాలు నమోదు చేయాలి





- చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం: మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్

**(వి,వెంకటేష్, ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 14**

ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు కమ్యూనిటీ కాంటాక్టు ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ పేర్కొన్నారు. సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని సంఘమల్లయ్య పల్లె గ్రామంలో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో డీసీపీ మాట్లాడుతూ....ఈ ప్రాంతంలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పనిచేస్తున్న వ్యక్తులపై పోలీసుల నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు. స్థానికంగా ఇళ్లు అద్దెకు ఇచ్చే యజమానులు అద్దెదారుల పూర్తి వివరాలు తప్పనిసరిగా సేకరించాలని సూచించారు. ముఖ్యంగా వారి ఆధార్ కార్డు, శాశ్వత చిరునామా, గతంలో ఎక్కడ పనిచేశారు, కుటుంబ సభ్యుల వివరాలు వంటి సమాచారాన్ని తెలుసుకుని నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి జీవనోపాధి కోసం ఈ ప్రాంతానికి వచ్చిన వారు తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవనం సాగించాలని, అనవసరమైన అత్యాశలకు పోకుండా చట్టబద్ధంగా పనులు చేసుకోవాలని పోలీసులు సూచించారు. నేరాల నియంత్రణకు ప్రజలందరు పోలీసులకు సహకరిం చాలన్నారు. గ్రామం లో ఎంట్రీ, ఎగ్జిట్ దారులలో, దుకాణాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసుతో సమానమని పేర్కొన్నారు. దొంగతనాలు, ప్రమాదాలు, నేరాలు, గొడవలు జరిగినప్పుడు నిందితులను సీసీ కెమెరాల ద్వారా సులువుగా పట్టుకోవచ్చున్నారు. అలాగే యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలని, చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాన్నారు. చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, ఈ గ్రామంలో ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాల వంటి వాటిని విక్రయిస్తే, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వేసవి నేపథ్యంలో విహార యాత్రలకు, ఊర్లకు వెళ్లే వారు ఇంట్లో విలువైన వస్తువులు, బంగారం, నగలు, డబ్బులను బ్యాంకు లాకర్ల లో భద్రపర్చుకోవాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు వాహన దారులందరు తప్పనిసరిగా పాటించాలన్నారు. అనంతరం సరైన పత్రాలు వాహనాలను గుర్తించి జరిమానాలను విధించారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే, వారి పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ మంచిర్యాల రూరల్ సీఐ రవీందర్,ఎస్సై ప్రశాంత్, మంచిర్యాల ఎస్ఐ,శ్రావణ్, కుమార్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాప్యం చేయవద్దు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 14 (ప్రజాతీర్పు)**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలస్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, మండలాల వారిగా అనుమతులు లభించిన ఇండ్లు, ప్రారంభించిన నిర్మాణాలు, అటవీ నిబంధనల వల్ల ఆగిన ఇండ్లు, తదితర అంశాలు సమీక్షించారు. తమ పరిధిలో ఉన్న అటవీ అంశాల పరిష్కారానికి అటవీ అధికారులు కృషి చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి దరఖాస్తులు పరిశీలించి, అర్హత ఉన్న దరఖాస్తులను పై దశకు పంపించాలని అన్నారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురవుతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి, ఇండ్ల నిర్మాణాలు వెంట వెంటనే పూర్తి చేసేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఖానాపూర్ ఫారెస్ట్ డివిజనల్ అధికారి రేవంత్ చంద్ర, హౌసింగ్, ఫారెస్ట్ అధికారులు, ఎంపీడీవో లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇక్కట్లు

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 14**

నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని సహకార సంఘంఆధ్వర్యంలో నడుస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులు తీవ్రఇబ్బందులు, ఎదుర్కొంటున్నారు. గొనెసంచుల కొరత, అదనపు వసూళ్లపై రైతులు ఆరోపణలు గుప్పించారు.కొనుగోలు కేంద్రంలో సరైనసదుపాయాలు లేవని, ముఖ్యంగా గొనె సంచుల కొరతతో రైతులు అవస్థలు పడుతున్నారని తెలిపారు.ఈ సమస్యలపై స్థానిక,తహసీల్దార్ కమల్ సింగ్‌కు రైతులు వినతి పత్రం అందజేశారు.కొనుగోలు కేంద్రం సిబ్బంది, సంచులు తెస్తేనే కొనుగోలు చేస్తామని చెబుతూ,ఇష్టారాజ్యంగా,వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపించారు.ఇది కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత లేమిని సూచిస్తోందని వారు పేర్కొన్నారు.అంతేకాకుండా,గొనె సంచుల పేరుతో ప్రతి రైతు వద్ద అదనంగా రూ.30 వసూలు చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ అదనపువసూళ్ల వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని వాపోయారు.అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.సమస్య పరిష్కారం కాకపోతే రోడ్డెక్కి ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరించారు. అధికారులు స్పందించి,రైతులకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



## విద్యా వారోత్సవాలలో భాగంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల సమావేశం

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 14**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసాలో విద్యా వారోత్సవాల నాల్గవ రోజు సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె.బుచ్చయ్య అధ్యక్షత వహించగా,వైస్ ప్రిన్సిపాల్ డా.రఘునాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఐక్యూఏసీ సమన్వయకర్త డా. యు.రవి కుమార్,పేరెంట్ టీచర్ సమన్వయకర్త ఆరె రాజు, అడ్మిషన్ ఇన్‌చార్జ్ డా. భీమారావు కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో డా.ఎం. శంకర్, డాక్టర్ జాదవ్ ఓం ప్రకాష్,డా.కె.సంతోష్ కుమార్,డా.కల్పన,డా. నహేద్,దివ్య తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ,భవిష్యత్ అవకాశాలు మరియు కళాశాల అభివృద్ధిపై తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.

## హెచ్‌పీఎస్ బేగంపేట్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

- మే 29లోగా దరఖాస్తులు సమర్పించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**(దుర్గం నగేష్ , ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 14:**



హైదరాబాద్‌లోని హెచ్‌పీఎస్ బేగంపేట్ పబ్లిక్ స్కూల్‌లో 2026--27 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతి (ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాల కోసం జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థులు 2019 జూన్ 1 నుంచి 2020 మే 31 మధ్య జన్మించి ఉండాలని పేర్కొన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, జనన ధృవీకరణ పత్రాలు, స్టడీ సర్టిఫికెట్, పాస్‌పోర్ట్ సైజు ఫోటో జత చేయాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను గెజిటెడ్ అధికారిచే ధృవీకరింపజేసి మే 29 సాయంత్రం 5 గంటలలోగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. జూన్ 1న లాటరీ పద్ధతిలో సీట్ల కేటాయింపు జరుగుతుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## ఎన్నికల హామీ నిలబెట్టుకున్న సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న

### నూతన వధువుకు రూ.10,116 పెళ్లి కానుక అందజేత

**రామడుగు/గంగాధర, మే 14 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



గంగాధర మండల కేంద్రంలో సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజాసేవలో ముందంజలో నిలుస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన బూర్ల అనూష వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తన ఎన్నికల హామీలో భాగంగా సొంత నిధుల నుండి రూ.10,116 నగదును పెళ్లి కానుకగా వధువు కుటుంబ సభ్యులకు అందజేశారు. పేద కుటుంబాలపై వివాహ భారం తగ్గించాలనే ఉద్దేశంతో ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న మాట్లాడుతూ గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తూ గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమయానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న సర్పంచ్ కు వధువు బూర్ల అనూష కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి మహేందర్, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సూపర్ న్యూమరి ద్వారా వెంటనే కారుణ్య నియామకము చేయాలి



## బలాష్టి రమేష్ – టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 14**

కీ"శే.మాలోత్ మంగయ్యలి, స్కూల్ అసిస్టెంట్ (వ్యాయామ విద్య), జడ్.పి.హెచ్.ఎస్(బాలికలు) గార్లలి, గార్ల మండలం యందు విధులను నిర్వహిస్తూ ఆకస్మికంగా మరణం చెందిన కారణంగా వారి కుమారుడు మాలోత్ అరుణ్ కుమార్.కి, ప్రభుత్వ ముందస్తు అనుమతి తో సూపర్ న్యూమరి పోస్టును మంజూరు చేసి, కారుణ్య నియామకం పథకం ద్వారా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగంను ఇవ్వాలని గౌరవనీయులు జిల్లా పరిషత్ డిప్యూటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి అనురాధ కిలి దరఖాస్తును సమర్పించనైనది. కుటుంబానికి ఆధారం అయిన కుటుంబ పెద్దను కోల్పోయి, ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురవుతున్న ఉద్యోగుల కుటుంబాలకు జాప్యం చేయకుండా, ప్రభుత్వం దయతో ఆదుకొని, అర్హత కలిగిన ఉద్యోగాలను వెంటనే ఇవ్వాలని, ఖాళీలు లేని పక్షంలో ప్రభుత్వ ముందస్తు అనుమతితో సూపర్ న్యూమరి పోస్టులను మంజూరు చేసి అట్టి పోస్టుల యందు ఉద్యోగాలను ఇవ్వాలని జిల్లా పరిషత్ డిప్యూటీ ముఖ్య కార్యనిర్వాహణాధికారి అనురాధని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్ )జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ రారులి. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, గార్ల మండల కార్యదర్శులు గుగులోతు సంతు రామనాదం చెరుకుపల్లి నాగరాజు స్థానిక మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు బాలాజీ,మండల అధ్యక్షులు పాపావత్ యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన కారుణ్య నియామకం ఫైలు సకాలంలో తయారుచేసి ఇచ్చినందుకుగాను టిపిటిఎఫ్ సంఘానికిఆ ఫైలు ఫార్వార్డ్ చేసిన జడ్పీహెచ్ఎస్ (బాలికలు) గార్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దేవులపల్లి సత్యనారాయణకి, ఇన్నాళ్లు తమ కుటుంబానికి అండగా నిలిచిన స్థానికమండలం ఉపాధ్యాయులకువివిధ ఉపాధ్యాయ సంఘాలకు తన హృదయ పూర్వక కృతజ్ఞతలను తెలిపినమాలోత్ అరుణ్ కుమార్ తెలియజేశారు.

# వరి ధాన్యం తరలింపు వేగవంతం చేయాలి

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 14**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని సుముఖ గోదాము, మండల కేంద్రంలోని జయలక్ష్మి రైస్ మిల్ లను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియ అనుసంధానంగా జరగాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. రైస్ మిల్లర్ల యజమానులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాసాయిపేట మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) మే 14**



మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల కేంద్రంలో ప్రజా పాలన లో భాగంగా మండల కేంద్రంలో గురు వారం నాడు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించరూ. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మరియు ప్రతి ఇంటిని తిరిగి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాల గురించి వివరించడం జరిగింది. అలాగే ప్రతి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి గౌరవం తేవాలని ఉపాధ్యాయులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడి రేసులో గుగులోత్ శ్రీను

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) మే 14.**

గార్ల. రాష్ట్రవ్యాప్తం గా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పదవుల భర్తీ ఈ నెల 15 లోవు అన్ని మండలాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల నియామక ప్రక్రియ ముమ్మరం చేసిన సందర్బంగా మహబూబాబాద్ జిల్లా స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని రేసులో ముగ్గురు పోటీ పడుతుండగా, స్థానికుడు పార్టీ సీనియర్ నాయకుడు పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీని నమ్ముకొని ఉన్న నిఖార్సయిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుగులోత్ శ్రీను అధ్యక్షుని రేసులో ఉన్నారు. మండలంలోని సీనియర్ నేతలు, తాజా మాజీ ప్రతినిధులు జిల్లా అధిష్టానం అండదండలతో పార్టీ పెద్దల ఆశీర్వాదం తో బరిలో నిలుస్తున్నారులిమండల సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిపులతో కలిసి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను గాంధీ భవన్ లో కలవ నున్నారు. గుగులోత్ శ్రీను ను అధిష్టానం ఆశీర్వదించాలని స్థానిక మండల సీనియర్ కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు కోరుకుంటున్నారు.

# మొక్కజొన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జీవన్ రెడ్డి

**( గుండేటిరాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 14**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గురువారం రాయికల్ మండలం లింగపూర్ , చింతలూర్ , కొత్తపేట్ , మూటపల్లి గ్రామాలలో మొక్కజొన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ... అనంతరం అధికారులతో ఫోన్ లో మాట్లాడుతూ... వడ్ల కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎక్కడికి అక్కడ అలాగే ఉన్నాయి కనీసం తూకం కూడా వేయడం లేదు లారీలు రావడం లేదు అని అడిగారు లారీ ట్రాన్స్ పోర్ట్ వారితో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో 40% కూడా ధాన్యం తూకం కాలేదు అని అన్నారు. లారీలతో పాటు అమాలి సమస్య ఉంది ధాన్యం తూకం లేక అమాలికి పని లేక వారు ఉండటం లేదు అన్నారు. అధికారులు ఈ రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు పంపిస్తాం అని అధికారులు ట్రాన్స్ పోర్ట్ సిబ్బంది తెలిపారు.

# ఇల్లందకుంట పాఠశాలలో ఘనంగా బడిబాట కార్యక్రమం




**జమ్మికుంట మే 14 ప్రజాతీర్పు**

ప్రభుత్వ ఆదేశానుసారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో పాఠశాల విద్య, ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈరోజు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్, ఇల్లందకుంట మండల విద్యాధికారి కే. రాములు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్నేమ్ నజ్మీన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. గోపి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాల నుండి విద్యార్థులు ఉపాధ్యాయులచే ర్యాలీగా గ్రామపంచాయతీ కార్యాలయం ఇల్లంతకుంట వరకు వెళ్లడం జరిగింది. ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైనటువంటి విద్యా అందిస్తున్నారని, ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరి నాణ్యమైనటువంటి విద్యను అభ్యసించాలని, ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని మన ఇల్లందకుంట పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, అధునాతనమైన ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డు ద్వారా విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నారని, సుశిక్షితులైనటువంటి అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులచే విద్య బోధన చేయుచున్నారని మరియు బాలికా సంరక్షణ కొరకు కరాటే మరియు షీ టీం ద్వారా రక్షణ కల్పిస్తున్నారని 24 గంటల సీసీ కెమెరాలు ఆధ్వర్యంలో పాఠశాల నడుస్తుందని యోగ, సంగీతం, నృత్యం, చిత్రలేఖనము, ఆటలు లాంటి బోధనేతర అభ్యసన ప్రక్రియలు కూడా ఉన్నాయని తెలిపారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్ మాట్లాడుతూ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతున్నదని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన చేయుచున్నామని ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 47 మంది విద్యార్థులకు 47 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణులై పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం జరిగిందని అలాగే రానున్నటువంటి విద్యా సంవత్సరంలో కూడా విద్యార్థులందరికీ నాణ్యమైన బోధన అందించి పాఠశాలకు ఇల్లందకుంట గ్రామానికి మంచి పేరు తీసుకో రావడం జరుగుతుందని తెలిపారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న రుచికరమైన మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటుబుక్కులు, రెండు జతల యూనిఫాం, 21 వస్తువులు కలిగిన ప్రతి విద్యార్థికి కిట్టుబాగ్, ఉదయం అల్పాహారము, ఎస్ఎస్సి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నామని , తరగతులు నిర్వహిస్తున్నప్పుడు ప్రత్యేక అల్పాహారము అందిస్తున్నామని కావున గ్రామంలో పరిసర గ్రామాల విద్యార్థులను ఇల్లందకుంట ఉన్నత పాఠశాలలో చేర్పించి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇల్లందకుంట గ్రామ సర్పంచి దార సురేష్, ఇల్లందకుంట మండల విద్యాధికారి కె. రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీన్, ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు, ఎం. సమ్మిరెడ్డి, జి. అన్నపూర్ణ, కే. సత్యం, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, ఎం. ఐలయ్య, ఎస్. సంపత్, కె. వీరస్వామి, వరలక్ష్మి, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ


**దుండిగల్, మే 14 (ప్రజా తీర్పు)**

దుండిగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డి.పోచంపల్లి లోని బొంగునురి కిషోర్ రెడ్డి తమ కార్యాలయంలో సిఎంఅర్ఎఫ్ చెక్కును,బాధిత కుటుంబ సభ్యులకు అత్యవసర చికిత్స కొరకు ఆరోగ్య శాఖ మంత్రి దూదిళ్ళ శ్రీధర్ బాబు ద్వారా,(సీఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బౌరంపేట్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి సునీత కు,ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స కొరకు ఆర్థికంగా లేకపోవడంతో,బాధిత కుటుంబ సభ్యులు బొంగునురి కిషోర్ రెడ్డి ని సంప్రదించగా,వారు వెంటనే స్పందించి, (సిఎంఆర్ఎఫ్) ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వారికి 60 వేల రూపాయల చెక్కును ,వైద్య ఖర్చులకు అందజేశారు.బాధిత కుటుంబ సభ్యులు,తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ ఉ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బికేఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలకు మహర్దశ రోడ్ల నిర్మాణానికి 15 కోట్ల 25 లక్షల నిధులు మంజూరు

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 14**



తెలియజేశారు గురువారం ఎస్. ఎస్. జిన్నింగ్ ఫ్యాక్టరీ లోని ఆయన నివాసంలో మాట్లాడారు. తండాలు వెలిసినప్పటినుండి బి. టి. రోడ్లు లేక గిరిజన ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రజల సమస్యను దృష్టిలో ఉంచుకోని 14.20 కిలో మీటర్లు, పొడవునా తండాలు కలుపుతూ 7 రోడ్ల నిర్మాణం చేపట్టానున్నామన్నారు.జి. వో.నెంబర్ 65 ప్రకారం ఐ. టి. డి.ఎ.ద్వారా ప్రభుత్వం పాలన పరమైనఅనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.నర్సాపూర్ మండలం లోనందన్ టు నందన్ తండా రోడుకు కోటిరూపాయలు,బామ్ని టు బామ్ని తాండ రోడ్ కు 2కోట్ల రూపాయలు,కుబీర్ మండలం లో నిగ్వటు పల్సి తండాకు 7 కోట్ల రూపాయలు,చాతటు చాత తండా 1కోటి 25 లక్షల రూపాయలు,కుంటాల మండలంలో దౌనెల్లి టు గంపూర్ తండాకు కోటి రూపాయలు,అంబకంటి టు హనుమాన్ తండా రోడ్ వంతెన నిర్మాణానికి 30 లక్షలు, మెదన్ పూర్ టు మహాదేవ్ తండాకు 2కోట్ల 70 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావ్ కు కృతజ్ఞతలు చెప్పారు.



# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**ఖానాపూర్,మే 14(ప్రజా తీర్పు ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా కడెం మండలం పెద్ద బెల్లాల్ గ్రామ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ గ్రామ ప్రజలకు, ముఖ్యంగా ఉపాధి హామీ కార్మికులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మహిళల భద్రత, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, గంజాయి వంటి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు,మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై ఎస్పీ వివరించారు.ప్రతి కుటుంబంలోని పెద్దలు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు సూచించాలని తెలిపారు.18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని,డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.గ్రామాల్లో గంజాయి,గుడుంబా,కల్తీ కల్లు వంటి అక్రమ మత్తు పదార్థాల విక్రయాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.గ్రామానికి స్వయంగా వచ్చి తమతో మమేకమై మాట్లాడిన జిల్లా ఎస్పీపై మహిళలు,ఉపాధి హామీ కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మహిళలతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎస్పీ, వారు తెచ్చుకున్న సద్దుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మహిళలు జిల్లా ఎస్పీతో కలిసి సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, డిఆర్డిఓ అధికారి విజయలక్ష్మి, ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ ఝుఎబ, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ,ఎస్సైలు, షీ టీమ్స్ సిబ్బంది, గ్రామస్థులు, మహిళలు మరియు సుమారు 400 మంది ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.



# మట్టపల్లి ఆర్యవైశ్య అన్నదాన సత్రం చైర్మన్ గజ్జి ప్రభాకర్ కు సన్మానం

**(మదు,ప్రజాతీర్పు సూర్యాపేట)మే/14**

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారుడు గజ్జి ప్రభాకర్ మట్టపల్లి ఆర్యవైశ్య అన్నదాన సత్రం కమిటీ చైర్మన్ గా ఎన్నికైనారు.ఈ సందర్భంగా హుజూర్‌నగర్ సాయిబాబా ఆలయం చైర్మన్ త్రిపురమల్ల అంజయ్య ఆధ్వర్యంలో గజ్జి ప్రభాకర్ ను గజమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, సాయిబాబా ఆలయం కమిటీ సభ్యులు ఓరుగంటి నాగేశ్వరావు,కుక్కడపు రామ్మోహన్ రావు, ఊరె వెంకయ్య జూలకంటి ఉపేందర్ కరాలపాటి పాపారావు జూలకంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రానున్న పంట కాలానికి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 14(ప్రజాతీర్పు):**

రానున్న పంట కాలానికి సంబంధించి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, వ్యవసాయ శాఖ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని రైతులకు అన్ని పంటలకు నాణ్యమైన విత్తనాలు అందించాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు విత్తన దుకాణాలు తనిఖీ చేస్తూ, విత్తనాల నాణ్యత పరిశీలించాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మేవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. రానున్న పంట సాగు కాలానికి సంబంధించి సరిపడు యూరియా రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులకు యూరియా అందివ్వాలన్నారు. యూరియా అందివ్వడంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వ్యవసాయేతర అవసరాలకు ఎరువులు మళ్లించకుండా చూడాలన్నారు. సహజ ఎరువులు వాడేలా రైతులకు అవగాహన కల్పించడం ద్వారా అధికారులు వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 14(ప్రజాతీర్పు ):**

నిర్మల్ మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, నిర్మల్ మునిసిపాలిటీకి సంబంధించి పలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో ప్రతిరోజు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వాన కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. త్రాగునీరు నిల్వ ఉంచే నీటి ట్యాంకులను శుభ్రపరచాలని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా త్రాగునీరు అందించాలని వివరించారు. పట్టణంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని తెలిపారు. పెండింగ్ పన్నుల వసూలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పట్టణ ఆదాయం పెంపుపై దృష్టి పెట్టాలని చెప్పారు. పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలిగితే వెంటనే స్పందించి, ఆ సమస్యలు తొలగించాలని అన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ అండ్‌బీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- టెండర్ దశలో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి

**(దుర్గం నగేష్ , ప్రజా తీర్పు, పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 14:**

జిల్లాలో ఆర్ అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ఆర్ అండ్‌బీ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో కొనసాగుతున్న రహదారులు, భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల అమలులో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనులు నిర్వహించాలని తెలిపారు. టెండర్ దశలో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన ఖరారు చేసి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.సింగరేణి అవసరాల కోసం భూసేకరణ జరుగుతున్న గ్రామాల్లో అవసరం లేని రహదారి విస్తరణ పనులను ప్రోత్సహించవద్దని సూచించారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి సంబంధిత శాఖకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మంథని గెస్ట్ హౌస్ నిర్మాణాన్ని నిర్ణీత 9 నెలల గడువులో పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రహదారుల మరమ్మతు పనులను అత్యవసరంగా చేపట్టాలని పేర్కొన్నారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు పాటిస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెండింగ్ బిల్లులు, భూసేకరణ, విద్యుత్ లైన్ మార్పిడి వంటి సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో త్వరగా పరిష్కరించాలని సూచించారు. అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, వారంవారీగా నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్‌బీ ఈఈ భావ్‌సింగ్, సీపీఓ రవీందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 14.**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ, నిల్వలు మరియు మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలనే ఉదేశ్యంతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం మల్లాపూర్ మండలం రాఘవపేట, ముత్యం పేట గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అలాగే మొగిలి పేట గ్రామంలోని ఏ ఆర్ ఎస్ రైస్ మిల్, ముత్యం పేట, రాఘవ పేట గ్రామం లోని పూజ ఇండస్ట్రీయల్ రైస్ మిల్లు, విష్ణు ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో మరియు జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు వస్తున్న వరి ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా అన్‌లోడ్ చేసిన వెంటనే లారీలను త్వరితగతిన పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. రైతులు మరియు రవాణాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం దిగుమతి, నిల్వ, మిల్లింగ్ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. మిల్లుల్లో ధాన్యం నిల్వలు, తేమ శాతం, మిల్లింగ్ సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనల మేరకు పనులు సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిల్లర్లు హమాలీలను అందుబాటులో ఉంచుకొని వచ్చిన ధాన్యాన్ని దింపుకోవాలని అలాగే మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లు, అధికారులు సమన్వయం చేసుకొని కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీవో నరసింహ రావు, సివిల్ సప్లైస్ డిఎం జితేంద్ర ప్రసాద్ , తహసీల్దార్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రంపై అసత్య ఆరోపణలు తగవు

### ఎంపీ వంశీకృష్ణ వ్యాఖ్యలపై బీజేపీ యువమోర్చా నేతల మండిపాటు

**పెద్దపల్లి ప్రతినిధి, మే 14 (ప్రజా తీర్పు):**

కేంద్ర ప్రభుత్వంపై పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఉద్దేశపూర్వకంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉప్పు కిరణ్ విమర్శించారు. గురువారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంపై కేంద్రం వివక్ష చూపుతోందని ప్రచారం చేయడం పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమేనన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి, ఆర్వోబీ నిర్మాణాలు, పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు. ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేయడం, రామగుండం ఆర్‌ఎఫ్‌సీఎల్ పునఃప్రారంభానికి రూ.5,250 కోట్ల సహాయం అందించడం ఇందుకు ఉదాహరణలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎంపీ వంశీకృష్ణకే సరైన ప్రోటోకాల్ దక్కడం లేదని, ఆ విషయాన్ని దాచిపెట్టేందుకు జిల్లా కలెక్టర్‌ను లక్ష్యంగా చేసుకోవడం సరైంది కాదన్నారు. "మీరు మంచిర్యాల జిల్లాకు ఎంపీనా.. లేక పెద్దపల్లి జిల్లాకు ఎంపీనా అని మీ కార్యకర్తలే సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్న పరిస్థితి ఉంది" అంటూ ఎద్దేవా చేశారు. బీజేపీపై విమర్శలు చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వెంకన్న, పట్టణ ఉపాధ్యక్షుడు పోగుల రాజు, పట్టణ కార్యదర్శి కుశనపల్లి మధుకరణ్ బాగావత్, పట్టణ అధ్యక్షుడు కుక్క అంజి, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు సిందే శివసాయి, హర్ష, మహేష్, హరీష్, గదాసి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## మెగా పీటీఎంలు, బడిబాట కార్యక్రమాలకు విశేష స్పందన

- జిల్లాలో 510 విద్యాసంస్థల్లో నిర్వహణ
- విద్యాభివృద్ధికి సమిష్టి కృషి అవసరం
- డీఈఓ జి. శారద

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు, పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 14,:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక--విద్యా వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద తెలిపారు. గురువారం నాలుగో రోజు నిర్వహించిన కార్యక్రమాలకు విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో మొత్తం 510 పాఠశాలలు, కళాశాలల్లో మెగా పీటీఎంలు నిర్వహించగా, 4,395 మంది తల్లిదండ్రులు, 534 మంది పూర్వ విద్యార్థులు, 771 మంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నట్లు వెల్లడించారు. పాఠశాలల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యం పెరగడం సంతోషకరమన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో 128 కెరీర్ గైడెన్స్, ఉన్నత విద్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 2,122 మంది విద్యార్థులు పాల్గొని ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన పొందినట్లు తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆరోగ్యకర జీవనశైలిపై చైతన్యం కల్పించేందుకు జిల్లాలో 68 వంటల పోటీలు నిర్వహించామని, వైద్య శిబిరాలు కూడా చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థుల సమిష్టి కృషి ఎంతో అవసరమని డీఈఓ అన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకం

### భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 14**



ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ అన్నారు. గురువారం ఎంపిక చేసిన రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాలను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, 18 సంవత్సరాలు నిండిన వారు, ఆయా నియోజకవర్గంలో సాధారణ నివాసితులు, చట్టపరంగా అనర్హులు కాని వారు ఓటరుగా నమోదు కావచ్చని తెలిపారు. యువ ఓటర్ల నమోదు, మహిళల భాగస్వామ్యం, దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఇంటింటి సర్వేలు, పోలింగ్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాలపట్టికలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని, అక్టోబర్ 27, 2025 నాటికి ఉన్న ఓటర్లందరికీ పాక్షికంగా పూరించిన ఎన్యూమరేషన్ ఫారమ్‌లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఫారమ్‌ల సేకరణ కోసం బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని కనీసం 3 సార్లు సందర్శించేలా చూడాలని, ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు.ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1 వేయి 200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. హై-రైజ్ బిల్డింగ్‌లు, మురికివాడలలో కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, ఒక కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి వారికి ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరడం జరిగిందని, ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించిన తర్వాత అట్టి జాబితాను వెబ్‌సైట్‌లో, స్థానిక కార్యాలయాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపుల కోసం ఫారమ్ 6, 7, 8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను సమకూర్చడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కొడారి మల్లేష్ యాదవ్ ఎన్నిక

**మంథని, మే 14 (ప్రజాతీర్పు)**

మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా కొడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మహావాది సతీష్ కుమార్, గౌరవాధ్యక్షులుగా బొల్లవరం విజయానందరావు, ఉపాధ్యక్షులుగా జబ్బార్ ఖాన్, వెల్మరెడ్డి శ్రీనివాస రెడ్డి, కోశాధికారిగా చేరాల రవీందర్, సహాయ కార్యదర్శులుగా చిప్ప రాజేష్, గిరివేణి రాకేష్, ప్రచార కార్యదర్శిగా చెలుకల యుగంధర్, కార్యవర్గ సభ్యులుగా కాశీపేట శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్, మాదేశి శ్రావణ్, ఆకుల రాజు, రామడుగు సాయి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కొడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్ మాట్లాడుతూ.. సంవత్సర కాలంలో ఏర్పాటై అంచెలంచెలుగా ఎదుగుతున్న డివిజన్ ప్రెస్ క్లబ్ ఇదే స్థాయిలో మంథని, కమాన్‌పూర్, ముత్తారం మండలాల స్థాయిలో గొప్ప పేరుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సీనియర్ పాత్రికేయుడు అక్కల నారాయణ మాట్లాడుతూ.. నూతన కమిటీ పాత్రికేయులకు స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సంవత్సర కాలం క్రితం ఏర్పాటైన మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులందరి కృషితో ముందుకు సాగుతుందని తెలిపారు.




ఒక సంవత్సరం సమయంలో కొన్ని పొరపాట్లు జరిగినా వాటిని అధిగమించి, గతంలో ఎదురైన ఆటుపోట్లు తట్టుకొని ఇకపై అలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తకుండా మెజారిటీ సభ్యుల అభిప్రాయాల మేరకు క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మెడగొని రాజమౌళి గౌడ్, మల్యాల దేవేందర్, అనుము వీరస్వామి, ఎగోలపు సంతోష్ గౌడ్, అమ్ము శ్రీనివాస్, కాసర్ల శంకర్, ఎండి సుభాన్, రావుల రాజ్‌కుమార్, మంథని లక్ష్మణ్, మాటేటి కుమార్, సడవలి, కాసు తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ భావేశ్ మిశ్రాను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఖానాపూర్ మే 14(ప్రజా తీర్పు ప్రతినిధి)**

నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన భావేశ్ మిశ్రాను గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో డీసీసీ ఉపాధ్యక్షులు రాజూరా సత్యం, మైనారిటీ నాయకుడు ఖానాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా,ఏజిపి ఆసిఫ్ అలీ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. జిల్లా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని నాయకులు కలెక్టర్‌ను కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ భావేశ్ మిశ్రా మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని తెలిపారు.ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భాశెట్టి శివ పాల్గొన్నారు.

## తర్లపాడు అడవిలో మహిళ మృతదేహం లభ్యం.. కేసు నమోదు

**ఖానాపూర్,మే 14(ప్రజా తీర్పు ప్రతినిధి):**



నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం తర్లపాడు అటవీ ప్రాంతంలో ఓ వివాహిత మృతదేహం లభ్యం కావడం స్థానికంగా కలకలం రేపింది.ఖానాపూర్ సిఐ అజయ్ బాబు తెలిపిన వివరాల ప్రకారం ఖానాపూర్ పట్టణ శాంతినగర్ కు చెందిన మౌనిక(28) ఏడాదిన్నర క్రితం లింగంపల్లి గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ తో వివాహం జరిగిందని,ఈ నెల 9వ తేదీన మౌనిక తన అత్తగారి ఇంటి నుండి పుట్టింటికి వెళ్తున్నానని చెప్పి బయలుదేరిందని,అయితే ఆమె తన తల్లిగారి ఇంటికి చేరుకోకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు మామడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే గురువారం ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తర్లపాడు అటవీ ప్రాంతంలో మౌనిక మృతదేహం లభ్యమైందని, మౌనిక మృతిపై ఆమె తల్లిదండ్రులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని,అదనపు కట్నం కోసం ఆమె భర్త, అత్తమామలే మౌనికను హత్య చేసి అడవిలో పడేసి ఉంటారని వారు ఆరోపిస్తున్నారని, బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని, ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.



## శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో 44 రోజుల ఆదాయం

**(నారుకట్ల మధు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా తీర్పు) మే 14**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 44 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు. రూ.2,00,17,810/- నగదు రూపం లో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా, మిశ్రమ బంగారం -- 175 గ్రాములు, మిశ్రమ వెండి -- 12 కిలోల 200 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు. ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు, కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి గారు, పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వహణాధి గారు అధికారి సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



## బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**POW మంచిర్యాల జిల్లా కన్వీనర్ లావణ్య డిమాండ్.**

**(అరికిల్ల జయకుమార్, మంచిర్యాల మండల్, ప్రజా తీర్పు) మే14**




కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా కొనసాగుతున్న బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను అరెస్టు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని ఈ విషయాన్ని తప్పుదారి పట్టిస్తూ నీరు కార్చేందుకు ప్రయత్ని స్తున్నాయని తక్షణం భగీరథను అరెస్టు చేసి సంఘటనపై న్యాయ విచారణ చేయాలని మంచిర్యాలలో నిర్వహించిన సమావేశంలో పిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఎస్ లావణ్య ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనర్ బాలికకు బలవంతంగా డ్రగ్స్ తాగిపించి అత్యాచారం చేశాడని భగీరథ పై ఆరోపణలు ఉన్నప్పటికీ సరైన పద్ధతిలో విచారణ జరపకుండా ఎలాగైనా కేసు నుండి భగీరథను తప్పించేందుకు పాలకవర్గాలు ప్రయత్నిస్తున్నాయని సమగ్ర విచారణ జరిపి భగీరథను శిక్షించకపోతే స్త్రీ విముక్తి మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని పెట్ బషీర్బాగ్ పోలీస్ స్టేషన్లో ఈనెల 8వ తేదీన ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ పోలీసులు ఇంతవరకు భగీరథను అరెస్టు చేయకపోవడం చాలా దారుణమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను తమ చెప్పు చేతల్లో పెట్టుకుని దోషులను రక్షించేందుకు కుట్రలు చేస్తున్నాయని ఇప్పటికే ఈ సంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా అనేక అనుమానాలు ప్రజల్లో నెలకొన్నాయని ఇదే కాకుండా గతంలోనూ భగీరథ పైన ర్యాగింగ్ భౌతిక దాడులు లాంటి ఆరోపణలు కూడా ఉన్నాయని వీటికి సంబంధించిన వీటికి సంబంధించిన అనేక వీడియోలు ఫోటోలు ప్రచారంలోకి వచ్చాయని ఆనాడే ఈ కేసులను ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని చట్టాన్ని అమలు చేసి ఉంటే ఈనాడు ఈ సంఘటన జరిగి ఉండేది కాదని ఆమె అన్నారు. ఇప్పటికైనా పోలీసు శాఖ న్యాయంగా వ్యవహరించి ఈ కేసును త్వరితగతిన విచారించి దోషులను శిక్షించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా ఆమె డిమాండ్ చేశారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమిపూజ

**రామడుగు, మే 14 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలం దేశరాజుపల్లి గ్రామంలోని అవుదారిపల్లి వద్ద కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధుల ద్వారా మంజూరైన మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్కపెల్లి దేవమ్మ లచ్చయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, మాజీ సర్పంచ్ కోలా రమేష్, బీజేపీ జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, ఉపసర్పంచ్ ఎం.డి హైదర్, గ్రామ కార్యదర్శి సంతోష్, వార్డ్ సభ్యులు చింతల స్వప్న తిరుపతి, అంబటి లక్ష్మి హనుమండ్లు, జిల్లెల సురేష్, అక్కరాజు గంగయ్య, నిమ్మనవేణి సురేష్, అమిరిశెట్టి సుధాకర్, పెగడ శ్రీనివాస్, అవుదరి నర్సయ్య, అవుదరి పెద్ద హనుమండ్లు, గాండ్ల తిరుపతి, అవుదరి ఆదిరెడ్డి, మింగన హనుమండ్లు, అవుదరి బాలయ్య, ఉప్పు నారాయణ, ఉప్పు మధు, మామిడి రాజు, పెగడ రమేష్ హాజరయ్యారు. బూత్ అధ్యక్షులు గాండ్ల సాయి కుమార్, బొల్లం రమేష్, అవుదరి శేఖర్, అవుదుర్తి శ్రీకాంత్, గాండ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న ట్రాక్టర్ ఢీ కొట్టిన కారు

- అక్కడికక్కడే మృతి చెందిన రాయమల్లు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే14**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని రాయపట్నం హనుమాన్ విగ్రహం ముందర ఆగి ఉన్న ట్రాక్టర్లు కారు ఢీ కొట్టిన ఘటనలో ఒక వ్యక్తి మృతి చెంది నలుగురికి గాయాలు ధర్మపురి ఎస్సై జి మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన కోడి ప్రవీణ్ మొగిలి రాజయ్య రాయమల్లు మంచిర్యాల జిల్లా హాజీపూర్ లో జరిగే శుభకార్యానికి వెళ్తుండగా కారు అజాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ రాయపట్నం మూలమలుపు వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్లు బలంగా ఢీకొట్టడంతో ముందర కూర్చున్న తరాల రాయమల్లు తలకు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు కారులోపురానిస్తున్న మిగతా వారికి తీవ్ర గాయాలు అవడంతో గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కోడి ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మపురి ఎస్సై జి మహేష్ తెలిపారు

## కరెంటు షాక్ తో కౌలుదారు రైతు మృతి

**( చింతలపల్లి వేణు ప్రజా తీర్పురాజన్న సిరిసిల్ల జిల్లా) మే 14**



పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన గన్నెబోయిన చంద్రయ్య, వయస్సు 49 సంవత్సరాలు, కోరం గ్రామ శివారులో కౌలుకు తీసుకున్న మామిడి తోటలో వేసిన కరెంటు వైర్‌ను తొలగించే క్రమంలో ఆ వైర్‌ను చేతికి చుట్టుకుంటూ తీసుకెళు తుండగా మధ్యలో ఉన్న జాయింట్ వద్ద విద్యుత్ ప్రవహించి ఎడమ చేతి మణికట్టుకు షాక్ తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించబడుచున్నది అని వేములవాడ రూరల్ సిఐ ఎం. శ్రీనివాస్ తెలిపారు.



## ధాన్యం కొనుగోలు జాప్యంపై రైతుల రాస్తారోకో

**భారీగా నిలిచిపోయిన వాహనాలు**

**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మే 14 (ప్రజాతీర్పు )**

హుస్నాబాద్ మండలం పందిళ్ళ ఐకెపి సెంటర్ వద్ద రైతులు ఆందోళనకు దిగారు. సిద్దిపేట - హనుమకొండ ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తూ ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న ఆలస్యంపై నిరసన తెలిపారు. ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నెల రోజుల క్రితమే ధాన్యం పోసినా ఇప్పటికీ కాంటాలు వేసి కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ప్యాడి క్లీనింగ్ మిషన్లకు విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంతో పనులు నిలిచిపోతున్నాయని రైతులు ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యంతో రైతులను ఇబ్బందులకు గురిచేసి తక్కువ ధరకే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతుల రాస్తారోకోతో ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చించారు. సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

**మంథని, మే 14 (ప్రజాతీర్పు)**

మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను అభివృద్ధి చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డితో కలిసి కళాశాలలో నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జరిగిన పేరెంట్ టీచర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇప్పటికే నిధులు కేటాయించారని, మంత్రి సహకారంతో కళాశాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్న ఈ కళాశాల విద్యార్థిని ప్రభుత్వ కళాశాలల్లో జిల్లాలో మొదటి స్థానం సాధించడం అభినందనీయమన్నారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ కళాశాలల్లో చదివే బదులు అదే




స్థాయిలో విద్య అందిస్తున్న ప్రభుత్వ సంస్థలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినిలను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలోజీ, అధ్యాపకులు రావుల తిరుమల్, శశాంక్, శ్రీదేవి, నగేష్, ఎల్ఆర్‌కె రెడ్డి, సవిత, మౌనిక, సిబ్బంది బియ్యబాని, అనసూయ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఉదారత చాటుకున్న మంత్రి పొన్నం

**చిగురుమామిడి మే 14 ప్రజాతీర్పు**

రాజకీయంలోనే కాదు మానవత్వం లోను మంత్రి పొన్నం ప్రభాకర్ ఉదారతను చాటుకున్నారు. ఇందుర్తి గ్రామానికి చెందిన బోయిని రవి అనారోగ్యంతో హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పేద కుటుంబం, ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆ కుటుంబానికి అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లగా మంత్రి వెంటనే స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి రూ. 2,50,000 లను ఎల్ ఓ సి ఇచ్చారు. ఈ సందర్భంగా బోయిని రవి తల్లి మంత్రి పొన్నం ప్రభాకర్ తమ పట్ల చూపిన ఉదారతకు, అండగా నిలిచినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతపూల నరేందర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అందే సురేష్, వార్డు సభ్యులు తోట లక్ష్మణ్ ఉన్నారు.

# రాయికల్ పట్టణం లో బడిబాట

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే14**




రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2026-27విద్యా సంవత్సర బడి బాట కార్యక్రమం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు సము దాయం ప్రధానో పాధ్యాయులు కాపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు నిర్వహించారు. పట్టణ వీధి వీధి లో తిరిగి బడీడు పిల్లల్ని బడిలో చేర్పి ంచాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ, పుర్రె రమేష్,ఏనుగు రజిత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సింగని రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నాల జెడ్పీహెచ్ఎస్‌లో విద్యా వారోత్సవాలు

**మంథని, మే 14 (ప్రజాతీర్పు)**

మంథని మండలం కన్నాల జెడ్పీహెచ్ఎస్‌లో విద్యా వారోత్సవాల సందర్భంగా తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుడిసె గట్టయ్య మాట్లాడుతూ.. పాఠశాలలో డిజిటల్ తరగతులు, సోలార్ ప్యానెల్ ఏర్పాటు, విద్యార్థులకు రెండు జతల యూనిఫాం డ్రెస్సులను ప్రభుత్వం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు వంగల కీర్తన, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు, మమతతో పాటు సుమారు 30 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సమావేశాలకు అందరూ హాజరుకావాలని ప్రధానోపాధ్యాయులు ఆకాంక్షించారు.

# ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గెల్లు చంద్రశేఖర్ యాదవ్

**- పార్టీ విధేయతకు పట్టం కట్టిన కాంగ్రెస్**

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), మే 14:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ గెల్లు చంద్రశేఖర్ యాదవ్ ను నియమిస్తూ పిసిసి అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గెల్లు చంద్రశేఖర్ యాదవ్ రాజారాంపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ గా ప్రజలకు సేవలందించడమే కాకుండా, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అధిష్టానానికి విధేయుడుగా తనదైన శైలిలో ముద్ర వేసుకున్నాడు.గెల్లు శేఖర్ యాదవ్ నియామకంపై కాంగ్రెస్ పార్టీ విధేయుడికి పట్టం కట్టిందని పార్టీ కార్యకర్తలతో పాటు రాజకీయ విశ్లేషకులు సైతం భావిస్తున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన గెల్లు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను పార్టీ క్యాడర్ తో పాటు నాయకులందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. తన నియమాకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తన గురువు పొనుగోటి శ్రీనివాసరావు, మద్దుల గోపాల్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా గెల్లు శేఖర్ యాదవ్ నియామకంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో పాటు అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వెల్గటూర్ మండల కోర్ కమిటీ సభ్యులు అల్లే వెంకటేష్ యాదవ్, మాచర్ల రాజేందర్ యాదవ్, నక్క లక్ష్మణ్ యాదవ్, ఎలుక రాజు యాదవ్, ఎలుక భగవాన్ యాదవ్, ఎండపల్లి, వెల్గటూర్ మండలాల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సంగ రమేష్ యాదవ్, కూస లక్ష్మణ్ యాదవ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్దెమర్రి లో ఘనంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం పాల్గొన్న అశేష భక్తజన సంద్రం

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) మే, 14:**



మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం (అక్కన్న మాదన్నలు కట్టించిన దేవాలయంగా ప్రసిద్ధి) హరిహరనాథుని దేవస్థానంలో అఖిలాండకోటి భక్త నాయకుడు శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం ఎంతో ఘనంగా కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నక్కా ప్రభాకర్ గౌడ్, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే శామకూర మల్లారెడ్డి కుమారుడు చామకూర భద్రారెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ నిర్మల వెంకటగిరి ప్రసాద్, దేవాలయ అధికారులు ఎండోమెంట్ ఆఫీసర్స్, మున్సిపల్ చైర్మన్ జామ్ రవిల ఆధ్వర్యంలో భక్తజన సంద్రంన్ని తలపిస్తు.. ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ లతా వెంకటేష్, 9వ వ వార్డు కౌన్సిలర్ శ్రీలత వెంక రెడ్డి, పదో వార్డ్ కౌన్సిలర్ గోవర్ధన్ రెడ్డి, రవికుమార్ గౌడ్, దేవాలయ అర్చకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు, చుట్టుపక్కల గ్రామాల నాయకులు, వివిధ కాలనీల వాసులు తదితర నాయకులు భక్తులు ప్రజలు తీర్థ ప్రసాదాలు పుచ్చుకొని, స్వామివారి అన్న ప్రసాద కార్యక్రమంలో జనసంద్రంన్ని తలపించేలా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా లక్కినేనిశ్యామ్ బాబు నియామకం

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) మే 14**

టేకులపల్లి :కాంగ్రెస్ పార్టీనిబలోపేతంలో భాగంగా మండల అధ్యక్షునిగ లక్కినేని శ్యామ్ బాబు ను నియమించారు టి పీసీసీ నుండి నియామక పత్రం ను అందుకున్నారు ను ఇ సదర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ లక్కినేనికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించ్చారు ఉమ్మడి పెగల్లపాడులో రెండు గ్రామ పంచాయతీలను అత్యధిక మెజారిటీతో సర్పంచ్ అభ్యర్థులను గెలిపించిఆశీర్వదించారని.టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తారని ఆశిస్తూఎమ్మెల్యే కోరం కనకయ్య మీపై విశ్వాస్వంతో ఇచ్చిన ఈ బాధ్యత సమర్థవంతంగా నిర్వహిస్తారని విశ్వసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.లక్కినేని శ్యామ్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేస్తానని,ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ఎమ్మెల్యే నాపై ఉంచిన విశ్వాసాన్ని నెరవేరుస్తూ మండలంలోని ప్రజలకు, పార్టీకి పూర్తి విశ్వాసంతో పని చేస్తానని తెలియచేసారు ఈ సందర్భంగా ఉమ్మడి పెగల్లపాడు కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరై లక్కినేని శ్యామ్ శుభాకాంక్షలు తెలిపారు.

# చలో హైదరాబాద్ - జూన్ 21న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం

- తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో పిలుపునిచ్చిన డాక్టర్. పిడమర్తి రవి,

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) మే, 13:**



తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల గౌరవ అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో జూన్ 21న తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం హైదరా బాదు నగరంలో జరగనున్న ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు అందర్ను హాజరు కావాలని మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో పిలుపు ఇవ్వడం జరిగింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులందరూ.. ఈ ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యేలా చూడాలని డాక్టర్ పిడమర్తి రవి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల అధ్యక్షులైన ఈడిగ సంజయ్ గౌడ్ ను ఆదేశించడం జరిగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం తో పాటు , ఉద్యమకారులకు పెన్షన్ హెల్త్ కార్డులు, ఉచిత బస్ బస్ పాస్ సౌకర్యం, గుర్తింపు కార్డు, టైగర్ అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగింది వీటన్నింటినీ ప్రభుత్వం తీసుకెళ్లి ఉద్యమకారులు సాధించుకోవాలని ఆయన పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వరాష్ట్ర సాధన ఉద్యమకారులు డాక్టర్ పిడమర్తి రవితో పాటు, బైరి నరేష్ గౌడ్, ఈడిగ సంజయ్ తెలంగాణ ఉద్యమకారులు మొక్క ఉపేందర్, పల్సర్ ఆంజనేయులు గౌడ్, భాగం శ్రీనివాసరావు చౌదరి, బి ఎన్ రమేష్ కుమార్, బి. సురేష్ కుమార్, కాటేపల్లి వీరేంద్రనాథ్, రాగం శ్రీశైలం తదితర తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాల రక్షణే నా లక్ష్యం సర్పంచ్ బోడ బాలు నాయక్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు టేకులపల్లి ) మే 14**



టేకులపల్లి: గ్రామపంచాయతీ పరిధిలో వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు సర్పంచ్ బోడ బాలు నాయక్ కఠిన నిర్ణయం తీసుకున్నారు. టేకులపల్లి భారత్ పెట్రోల్ బంక్ నుండి గోలియతండ హెచ్.పి. పెట్రోల్ బంక్ (సేవాలాల్ గుడి) వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా భారీ వాహనాలను నిలపడంపై తక్షణమే నిషేధం విధిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.గత 20 రోజుల్లో ఈ మార్గంలో 10 ప్రమాదాలో రెండు ప్రాణాలు, రెండు బర్రె ప్రాణాలు కోల్పోవడంజరగడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. గత వారం జరిగిన ప్రమాదాల్లో రెండు బర్రెలు మృతి చెందగా, ఇదే రహదారిపై జరిగిన ప్రమాదంలో హోల్‌సేల్ వ్యాపారి రాయల రాజేష్ మృత్యువాత, నిన్న రాత్రి మూడు నాగేష్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ పడటం పట్ల సర్పంచ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు పక్కన నిలుపుతున్న భారీ వాహనాల వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఈ ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘించి రహదారికి ఇరువైపులా వాహనాలు నిలిపితే యజమానులకు భారీ జరిమానా విధించబడుతుంది.మండల కేంద్రంలోని ఎంపీడీవో, ఎమ్మార్వో మరియు పోలీస్ శాఖ అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.వాహనదారులు, డ్రైవర్లు ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకుని సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే అధికారులు సహకారం సలహాలతో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.నిరంతరం ప్రమాదాలు జరుగుతున్న ఈ బ్లాక్ స్పాట్ వద్ద అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని టేకులపల్లి మండల ప్రజలు మరియు సర్పంచ్ బోడ బాలు నాయక్ డిమాండ్ చేస్తున్నారు.

# కరీంనగర్‌లో ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీపై సమగ్ర విచారణ జరపాలి

**జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం లేఖ**

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 14**



కరీంనగర్ పట్టణంలో ఎటువంటి అనుభవం లేకుండా విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, డాక్టర్ మేడిపల్లి సత్యం గురువారం జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, కరీంనగర్‌లో చాలా ప్రైవేట్ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు అత్యంత దయనీయంగా ఉన్నాయి. ధనవంతులు పూర్తిగా వ్యాపార ధోరణితో కుమ్మక్కై ఆసుపత్రులు పెడుతున్నారు. అర్హత లేని డాక్టర్లు సిబ్బందిని తక్కువ జీతాలకు పెట్టుకుని వారితో శస్త్రచికిత్సలు చేయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. “లిఫ్టులు, వీల్‌చైర్లు, బెడ్లు వంటి అత్యవసర సౌకర్యాలు లేవు, వీటిపై పర్యవేక్షణ అవసరం, సరైన పారిశుధ్యం లేక రోగులు నరకం చూస్తున్నారు. చిన్న జ్వరం వచ్చి చికిత్స కోసం డాక్టర్ ను సంప్రదిస్తే అనవసర పరీక్షలు రాసి లక్షల్లో బిల్లులు దోచుకుంటున్నారు. ఇది ప్రజారోగ్యంతో వ్యాపారం చేయడమే” అని ఆరోపించారు. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వెంటనే జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను లేఖలో కోరినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం. కార్పొరేట్ ఆసుపత్రుల దోపిడీని సహించేది లేదు. ప్రజల ప్రాణాలతో ఆటలాడే ఆసుపత్రులపై ఉక్కుపాదం మోపాల్సిందే” అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పష్టం చేశారు.

# ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ

**పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుశీది**

**ఎస్సీ సెల్ ఉమ్మడి జిల్లా పరిశీలకులు కొరివి అరుణ్ కుమార్**

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) మే 14**




కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ దళిత కార్యకర్తకు తగిన గుర్తింపు వుంటుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ పరిశీలకులు కొరివి అరుణ్ కుమార్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా మానకొండూరు ఎమ్మెల్యే, టిపిసిసి ఎస్సీ సెల్ విభాగశీ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు రాష్ట్రంలో వినూత్న పద్ధతిలో జిల్లా, నగర ఎస్ సి సెల్ అధ్యక్షుల ఎంపిక కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. పార్టీ కోసం కష్ట పడ్డ వారికి గుర్తింపు ఇవ్వడంలో భాగంగానే పార్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగి పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు కచ్చితంగా తగిన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం, అర్బన్ డిసిసి అధ్యక్షులు అంజన్ కుమార్ అనుమతితో కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్ష పదవి ఆశావహుల నుంచి వారు దరఖాస్తులు స్వీకరించారు. కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్ష పదవికి 20 దరఖాస్తులు, నగర ఎస్సి సెల్ అధ్యక్ష పదవికి 5 దరఖాస్తులు వచ్చాయని, మండల అధ్యక్ష పదవి ఆశిస్తూ దాదాపు 10 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ దరఖాస్తులన్నిటినీ క్రోడీకరించి ఒక నివేదిక తయారు చేసి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ కు అందజేయడం జరుగుతుందని, ఎటువంటి పైరవీలకు తావు లేకుండా స్థానిక నాయకుల సలహాలు సూచనల మేరకు కష్టపడ్డ కార్యకర్తలతోనే కమిటీల ఎంపిక జరుగుతుందని ఆయన తెలిపారు. ఈరోజు దరఖాస్తు చేసుకోలేని ఆశావాహులకు రేపటి వరకు అవకాశం ఉందని, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలలోగా వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున దళిత కాంగ్రెస్ నాయకులు, ఆశవహులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 14**



రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యంను కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని, ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండల కేంద్రంలో హాజీపూర్, లక్షెట్టిపేట మండలాల తహసిల్దార్లు పుష్పలత, దిలీప్ కుమార్ లతో కలిసి రాజరాజేశ్వర రైస్ మిల్ ను సందర్శించి ప్రక్రియ పరిశీలించిన అనంతరం గాయత్రి రైస్ మిల్ లో ఏర్పాటు చేసిన గోదామును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం దెబ్బతినకుండా గోదాములలో నిల్వ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో లారీలు, హమాలీల కొరత, సమస్య లేకుండా ధాన్యం దిగుమతి త్వరగా పూర్తిచేసే విధంగా రైస్ మిల్లులు, లారీల యజమానులు, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, గోదామును దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ మళ్లీ ఫట్టి.. వరుసగా ఐదో ఓటమితో డీలా

### ముంబైని గెలిపించిన తిలక్



ఐపీఎల్-19లో ప్లేఆఫ్స్ రేసు నుంచి వైదొలిగిన ముంబై ఇండియన్స్ పోతూపోతూ గత ఎడిషన్ రన్నరప్ పంజాబ్ కింగ్స్‌ను దెబ్బకొట్టింది. తిలక్ వర్మ (33 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సర్లతో 75 నాటౌట్) అద్భుత ఆటకు తోడు బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్ (4/39) సత్తా చాటడంతో గురువారం జరిగిన మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో పంజాబ్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. తొలి ఏడు మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచిన తర్వాత వరుసగా ఐదో ఓటమితో పంజాబ్ మరింత డీలా పడింది. తొలుత పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (32 బంతుల్లో 6 ఫోర్లు,4 సిక్సర్లతో 57) అర ?ధశతకంతో రాణించగా, ఆఖర్లో అజ్మతుల్లా ఒమర్‌జాయ్ (17బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 38) మెరుపు ఇన్నింగ్స్‌తో అలరించాడు. తర్వాత ముంబై 19.5 ఓవర్లలో 205/4 స్కోరు చేసి గెలిచింది. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (23 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 48) కూడా సత్తా చాటాడు. తిలక్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

లక్ష్య ఛేదనలో ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ ముంబైకి అద్భుత ఆరంభం అందించాడు. తొలుత హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ (25) ఇబ్బంది పడినా.. ర్యాన్ మాత్రం భారీ షాట్లతో అలరించాడు. రెండో ఓవర్లో సిక్సర్ల ఖాతా తెరిచిన అతను యాన్సెన్ బౌలింగ్‌లో 4,6,4.. బార్ట్‌లెట్ ఓవర్లో 6,4తో జోరు చూపెట్టాడు. బార్ట్‌లెట్ వేసిన ఆరో ఓవర్లో తను మరో సిక్స్ కొట్టగా.. తొలి 13 బంతుల్లో 6 రన్స్ మాత్రమే చేసిన రోహిత్ కూడా సిక్స్ బాదడంతో పవర్ ప్లేను ముంబై 59/0తో ముగించింది. అయితే, ఫీల్డింగ్ మారిన తర్వాత పంజాబ్ బౌలర్లు పుంజుకున్నారు. ఏడో ఓవర్లో ఆర్య పట్టిన క్యాచ్‌తో రికెల్టన్‌ను ఔట్ చేసిన ఒమర్‌జాయ్ తొలి వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యాన్ని ముగించాడు. వచ్చీ రాగానే ఓ సిక్స్ రాబట్టిన నమన్ ధీర్ (9) యాన్సెన్ బౌలింగ్‌లో అర్ష్‌దీప్‌కు చిక్కాడు. పదో ఓవర్లో సిన్నర్ చహల్ లో లెంగ్త్ బాల్‌తో రోహిత్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో ముంబై 88/3తో డీలా పడింది. ఈ టైమ్‌లో తిలక్ వర్మ జట్టు బాధ్యత తీసుకున్నాడు. వరుస బౌండరీలతో తిలక్ లక్ష్యాన్ని కరిగించే ప్రయత్నం చేశాడు. మరో ఎండ్‌లో రూథర్‌ఫర్డ్ (20)ఇబ్బంది పడటంతో సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతూ పోయింది. 30 బంతుల్లో 70 రన్స్ అవసరమైన దశలో చహల్ వేసిన 16వ ఓవర్లో తిలక్ 6,4.. రూథర్‌ఫర్డ్ భారీ సిక్స్ బాది 20 పరుగులు రాబట్టి జట్టుపై ఒత్తిడి తగ్గించారు. కానీ, రూథర్‌ఫర్డ్‌ను ఔట్ చేసిన ఒమర్‌జాయ్ పంజాబ్‌ను రేసులోకి తెచ్చాడు. అయినా తిలక్ వెనక్కుతగ్గలేదు. యాన్సెన్ వేసిన 18వ ఓవర్లో రెండు సిక్స్‌లు, ఓ ఫోర్‌తో పంజాబ్ ఆశలపై నీళ్లు చల్లాడు. అదే ఓవర్లో ఓ ఫోర్ రాబట్టిన విల్ జాక్స్ (25 నాటౌట్).. అర్ష్‌దీప్ బౌలింగ్‌లో 6, 4 బాదాడు. చివరి ఓవర్లో ముంబై విజయానికి 15 రన్స్ అవసరం అయ్యాయి. తొలి బాల్‌కు జాక్స్ సిక్స్ కొట్టగా.. తిలక్ వరుసగా రెండు సిక్సర్లతో ముంబైని గెలిపించాడు.

### ప్రభ్ ఫిఫ్టీ.. శార్దూల్ జోరు

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్‌కు ఓపెనర్లు ప్రియాంశ్ ఆర్య (27), ప్రభ్‌సిమ్రన్ సింగ్ 33 బంతుల్లోన్లే 50 పరుగులు జోడించి మంచి ఆరంభాన్నిచ్చారు. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే లభించిన జీవనదానాన్ని అందిపుచ్చుకున్న ప్రభ్‌సిమ్రన్ వరుస బౌండరీలతో ముంబై బౌలర్లపై ఎదురుదాడి చేశాడు. ఆరో ఓవర్లో దీపక్ చహర్ నకుల్ బాల్‌తో ప్రియాంశ్‌ను బౌల్డ్ చేసి ఈ జోడీని విడదీశాడు.పవర్ ప్లేను 55/1తో ముగించిన తర్వాత కనోలి (21)తోడుగా ప్రభ్ జోరు కొనసాగించాడు. రఘు శర్మ వేసిన పదో ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు కొట్టిన అతను కార్బిన్ బాష్ బౌలింగ్‌లో మరో సిక్స్ రాబట్టి ఈ సీజన్‌లో ముంబైపై రెండోసారి ఫిఫ్టీ అందుకున్నాడు. అయితే, 12వ ఓవర్లో మళ్లీ బౌలింగ్‌కు దిగిన శార్దూల్ ఠాకూర్ పదునైన బంతులతో పంజాబ్‌ను గట్టి దెబ్బ కొట్టాడు. మూడు బంతుల వ్యవధిలో ప్రభ్‌సిమ్రన్‌తో పాటు శ్రేయస్ అయ్యర్ (4)ను ఔట్ చేసి మ్యాచ్‌ను ముంబై వైపు తిప్పాడు. ఆ వెంటనే కనోలిని రాజ్ బవా బౌల్డ్ చేయగా.. సూర్యాంశ్ షెడ్గే (8), శశాంక్ సింగ్ (2) నిరాశ పరిచారు. దాంతో 15 ఓవర్లకు 135/6తో పంజాబ్ కష్టాల్లో పడింది. తర్వాతి ఓవర్లో బుమ్రా ఐదు రన్సే ఇవ్వగా.. ఆల్‌రౌండర్ యాన్సెన్ (2)ను బౌల్డ్ చేసిన శార్దూల్ ఆ జట్టును మరో దెబ్బకొట్టడంతో స్కోరు 180 దాటితే గొప్పే అనిపించింది. కానీ, ఒమర్‌జాయ్ అనూహ్యంగా రెచ్చిపోవడంతో ఆఖరి మూడు ఓవర్లలో ముంబై బౌలర్ల వ్యూహాలు ఫలించలేదు. శార్దూల్ ఆఖరి బంతిని స్టాండ్స్‌కు చేర్చిన అతను.. చహర్ వేసిన 18వ ఓవర్లో వరుసగా 4, 6, 6 కొట్టి ఔటయ్యాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన విష్ణు వినోద్ (15 నాటౌట్), జేవియర్ బార్ట్‌లెట్ (18 నాటౌట్) ఫీల్డర్ల తప్పిదాన్ని సొమ్ము చేసుకొని చివరి రెండు ఓవర్లలో 34 రన్స్ రాబట్టడంతో పంజాబ్ ఈ సీజన్‌లో ఎనిమిదోసారి 200 పరుగుల మార్కును దాటగలిగింది.

### సంక్షిప్త స్కోర్లు

**పంజాబ్: 20 ఓవర్లలో 200/8 (ప్రభ్‌సిమ్రన్ 57, ఒమర్‌జాయ్ 38, శార్దూల్ 4/39); ముంబై: 19.5 ఓవర్లలో 205/4 (తిలక్ 75 నాటౌట్, రికెల్టన్ 48, ఒమర్‌జాయ్ 2/36)**

## ఆ భయాన్ని జయించాను

పాత్ర కోసం ఎంతటి సాహసానికైనా వెనుకాడని నటీనటుల్లో తానూ ఉంటానని రుజువు చేసుకున్నది తెలంగాణ కోడలుపిల్ల రష్మిక మందన్నా. ప్రస్తుతం ఈ అందాలభామ 'మైసా' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా కోసం ఏకంగా 80 అడుగుల ఎత్తు నుంచి డూప్ లేకుండా దూకిందంటూ ఆ చిత్ర దర్శకుడు రవీంద్ర పుల్లె ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఆ సమయంలో చేతులకు, కాళ్లకు గాయాలైనా విరామం తీసుకోకుండా రష్మిక షూట్‌లో పాల్గొన్నారని ఆయన తెలిపారు.





## మిస్టరీ ప్రధానంగా మేము కాప్'లం

నాగబాబు ప్రధాన పాత్రలో నటించిన వెబ్‌సిరీస్ 'మేము 'కాప్'లం'. ప్రదీప్ మద్దాలి దర్శకుడు. గెటప్ శ్రీను, రవితేజ నన్నిమల కీలక పాత్రధారులు. రా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై బి.వి.ఎస్.రవి నిర్మించారు. ఈ నెల 22 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. మహాదేవపట్నం అనే పల్లెటూరి నేపథ్యంలో సలార్‌రాజు అనే కోడిపుంజు ఆచూకీ తెలుసుకునే ప్రయత్నంలో కామెడీ, మిస్టరీ ప్రధానంగా ట్రైలర్ ఆకట్టుకుంది. గ్రామీణ జీవితం, అక్కడి స్థానిక రాజకీయాలు, కోడిపుంజు మిస్సింగ్ మిస్టరీ వంటి అంశాలతో ఆసక్తిని రేకెత్తించింది. ఈ సిరీస్‌కు సంగీతం: సాకేత్ కోమందూరి, కథ: శోభన్ చిట్టిప్రోలు, దర్శకత్వం: ప్రదీప్ మద్దాలి.



# కే కే 5 గనిలో కార్మికులతో లోపలికి దిగిన మంత్రి వివేక్

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) మే 14**

మంచిర్యాల జిల్లా మందమర్రి ఖఖ-5 గని లో కార్మికులతో కలిసి గని లోపలికి దిగిన మంత్రి వివేక్ వెంకటస్వామి కార్మికులు పని చేసే పని ప్రదేశాలను పరిశీలించి కార్మికులతో ముచ్చటించిన మంత్రి. కార్మికులందరూ ప్రేక్స్ పై ఇన్ కాం ట్యాక్స్ ,సొంతింటి కల సమస్య లను పరిష్కరించాలని గనిలోపల కార్మికులు కోరుతున్నారు. బిఆర్ఎస్ హయంలో సింగరేణి సంస్థను పట్టించుకోలే.. ఆర్థికంగా వాడుకున్నారె తప్ప ఒక్క గని నీ కూడా ప్రారంభించలేదు. కొత్త గనులు,కొత్త ఉద్యోగాలు తీసుకొచ్చి సింగరేణీ కి పూర్వ వైభవం తీసుకువచ్చేలా.ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుంది. సింగరేణి సంస్థ కార్మికులకు రక్షణ కల్పిస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధించాలి.

# వ్యవసాయ అవసరాలకే చెరువు మట్టి వినియోగించాలి

- రైతులకు ఉచితంగా సారవంతమైన మట్టి
- రేపటి నుంచి తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తులు
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు, పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 14:**

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీరు లేని చెరువులలోని సారవంతమైన మట్టిని వ్యవసాయ భూములకు తరలించుకునేందుకు ఆసక్తి గల రైతులు రేపటి నుంచి సంబంధిత తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. వ్యవసాయ భూముల సారాన్ని పెంచేందుకు చెరువు మట్టిని రైతులకు పూర్తిగా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు దరఖాస్తులో తమ వ్యక్తిగత వివరాలు, భూమి విస్తీర్ణం, పీపీబీ వివరాలు, రవాణా వాహనం నంబరు తదితర వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. సంబంధిత తహసీల్దార్లు దరఖాస్తులను పరిశీలించి అనుమతులు జారీ చేస్తారని, అనంతరం రైతులు చెరువుల నుంచి మట్టిని తరలించుకోవచ్చని వివరించారు. చెరువు మట్టిని కేవలం వ్యవసాయ అవసరాలకే వినియోగించాలని స్పష్టం చేశారు.చెరువు మట్టిని ఇతర అవసరాలకు మళ్లించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారి వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధించి కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.




# టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 14**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే వర్క్ షాపులో టిబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు స్తానిక రైల్వే ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా.ప్రణీత డి,ఎం,ఓ,అక్కడ హాజరైన వర్కర్స్ తో మాట్లాడారు. క్షయ వ్యాధి మరియు హెచ్ఐవి నివారణ కై ఈ వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా,అనుమానించాలన్నారు, క్షయవ్యాధి వ్యాప్తి చెశేదకుండా తగిన జాగ్రతలు పాటించాలని దీంట్లో భాగంగా అవగాహన కొరకు వివరముగా తెలియజేయడం మరియు అక్కడ ఉన్న పేషెంట్లతో,సిబ్బందితో విషయం తెలియ పరుస్తు జిల్లాలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు, ఎక్స్ రే పరీక్ష ఉచితంగా చేస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆమె ఉద్యోగి వర్కర్స్ కి తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. హెచ్ఐవి గురించి కూడా తగిన జాగ్రత్తలు లక్షణాల గురించి,వివరించారు.సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు అని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ పుట్ట సత్తయ్య, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, ఫార్మసిస్ట్ శీహరిబాబు, డివిజన్ క్షయవ్యాధి సూపర్ వైజర్ శ్రీపెల్లి శశికాంత్, ఐ.సి.టి.సి కౌన్సిలర్ నాగుల జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సినర్ నయా రికార్డు

వరల్డ్ నంబర్ వన్ టెన్నిస్ ప్లేయర్, ఇటలీ స్టార్ యానిక్ సినక్ సరికొత్త సృష్టించాడు. ఇటాలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భాగంగా గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో సినర్ 6-2, 6-4 తేడాతో 14వ ర్యాంకర్ ఆండ్రీ రుబ్లెవ్ (రష్యా) పై గెలిచి సెమీఫైనల్ చేరాడు. ఈ విజయంతో ఏటీపీ మాస్టర్స్ 1000 ఈవెంట్లలో వరుసగా 32వ విజయాన్ని నమోదు చేసిన సినర్ టెన్నిస్ దిగ్గజం నొవాక్ జొకోవిచ్ పేరిట ఉన్న 31 వరుస విజయాల రికార్డును (2011లో) బద్దలు కొట్టాడు. అదే సమయంలో 1976లో అడ్రియానో పనట్టా తర్వాత రోమ్ క్లే కోర్టుపై ఇటాలియన్ ఓపెన్ టైటిల్ అందుకున్న తొలి స్వదేశీ ఆటగాడిగా నిలిచేందుకు సినర్ కేవలం రెండు విజయాల దూరంలో ఉన్నాడు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020